# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ఏలూరు | సంపుటి:01 | సంచిక:122 | శనివారం | మే 03, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada,Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




గంగమ్మ జాతర ఘనంగా నిర్వహిద్దాం:మేయర్ డాక్టర్ శిరీష

## అమరావతి కేవలం ఒక నగరం కాదు ..ఒక శక్తి



**-అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ సభ**

**-హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ**

**-వర్చువల్ గా రూ.58 వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేశారు. రాజధాని పనులను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని మోదీ... అనంతరం తెలుగులో తన ప్రసంగం మొదలుపెట్టారు. దుర్గమ్మ తల్లి కొలువై ఉన్న పుణ్యభూమిలో మీ అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని వెల్లడించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, నా మిత్రుడు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, శక్తిమంతుడు పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు. "ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నాను. నాకు కనిపిస్తోంది ఒక నగరం మాత్రమే కాదు... ఒక స్వప్నం సాకారం కాబోతోందన్న భావన కూడా కలుగుతోంది. ఒక కొత్త అమరావతి, ఒక కొత్త ఆంధ్రప్రదేశ్ సాకారం అవుతుంది.

మిగతా 2లో

# ప్రతి ఒక్కరూ 'నా రాజధాని' అని గర్వించేలా అమరావతిని నిర్మిస్తాం

**-రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని**

**-రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి మా సిద్ధాంతం**

**-రాజధాని పనులు పున: ప్రారంభమే కాదు... రాజధాని ప్రారంభోత్సవం కూడా మోదీ చేతుల మీదుగానే చేస్తాం**

**-మోదీ నాయకత్వంలో బలమైన భారత్ ఆవిష్కృతం... ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది**

**-పహల్గాం దాడి ఘటనతో మోదీలో ఆవేదన చూశాను**

**-దేశం కోసం ప్రధాని తీసుకునే అన్ని నిర్ణయాలకు మద్దతుగా ఉంటాం**

**-అమరావతి పున: ప్రారంభ సభలో సిఎం చంద్రబాబు నాయుడు**

**-హమ్ ఆప్ కే సాత్ హై అంటూ... జాతీయ జెండాల ప్రదర్శన మధ్య వందేమాతరం నినాదాలతో మోదీకి మద్దతు పలికిన సిఎం చంద్రబాబు**

**-భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబుతో గొంతు కలిపిన ప్రధాని మోదీ**




ప్రజాభుమి ప్రతినిధి, అమరావతి:

అమరావతి పునఃప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభను ఉద్దేశించి మాట్లాడుతూ "అమరావతి పనుల పున:ప్రారంభానికి ఇక్కడికి వచ్చిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారికి రాష్ట్ర ప్రజల తరుపున స్వాగతం తెలుపుతున్నాను.ముందుగా మీకు ఇక్కడ ఒక విషయం చెప్పాలి. గతంలో ఎప్పుడు మోదీ గారిని కలిసినా చాలా ఆహ్లాదకరంగా భేటీ జరిగేది. కానీ మొన్నటి మా ఢిల్లీ భేటీ చాలా గంభీరంగా సాగింది.దీనికి కారణం పహల్గాం దాడి ఘటన. తొలిసారి ఆయనలో అంత బాధ చూశాను. ఉగ్రవాదుల దాడిలో నా దేశ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు అనే ఆవేదన మోదీ గారిలో చూశాను. అందుకే ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల తరుపున చెపుతున్నాను...ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి ప్రధాని మోదీ గారు, కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మేం మద్దతుగా ఉంటాం. మోదీ జీ హమ్ ఆప్ కే సాత్ హై! ఆంధ్రప్రదేశ్ కే పాంచ్ కరోర్ లోగ్ ఆప్ కే సాత్ హై..!పూరా దేశ్ ఆప్ కే సాత్ హై!ఈ సభలో ఉన్న అందరూ ఒక సారి గట్టిగా వందేమాతరం అని చెప్పండి. వందేమాతరం. వందేమాతరం... వందేమాతరం

రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి :2014లో రాజధాని లేని పరిస్థితుల్లో మనం పాలన ప్రారంభించాం.

మిగతా 2లో

### ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టుల వివరాలు :



-రూ.1459 కోట్లతో నాగాయలంకలో క్షిపణి ప్రయోగ కేంద్రం

-రూ.100 కోట్లతో విశాఖలో డీపీఐఐటీ చేపట్టే యూనిటీ మాల్‌కు

-రూ.293 కోట్లతో గుంతకల్ - వెస్ట్-మల్లప్ప గేట్ ఆర్‌యూబీ నిర్మాణం

-3,716 కోట్లతో ఆరు జాతీయ రహదారుల ప్రాజెక్టులు

### వచ్చే ఏడాది జనవరి 1న అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రారంభం




-ఐబీఎం, టీసీఎస్, ఎల్&టీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

-'క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్' కలిగిన 'క్వాంటం సిస్టం 2' ఏర్పాటు

-ఇది భారత్‌లోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్

-దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహిస్తాం

-ముఖ్యమంత్రి చంద్రబాబు

2



### ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు

2

## చంద్రబాబుపై కక్షతో అమరావతిని చంపాలని చూశారు



**-ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్కకాదు**

**-ఇక మనకు తిరుగులేదు...అమరావతి అన్ స్టాపబుల్!**

**-ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రతికోరికను మోడీజీ తీరుస్తున్నారు**

**-కులగణనతో వెనుకబడిన వర్గాల దశాబ్ధాల కల సాకారం**

**-నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం**

**-అమరావతి రీస్టార్ట్ సభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-


రాష్ట్రంలో 2019-24 నడుమ విధ్వంస పాలన నడిచింది, చంద్రబాబు గారిపై వ్యక్తిగత కక్షతో అమరావతిని చంపాలని చూశారు, ఒక్క ఇటుక పెట్టకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం గడిపేసారని రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. అమరావతి పనుల పునః ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... 8 ఏళ్ల పిల్లాడి దగ్గర నుండి 80 ఏళ్ళ వృద్ధుల వరకూ జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు అనాడు రైతులకు సంకెళ్లు వేసారు, అమరావతి ఉద్యమంలో పాల్గొన్నందుకు మహిళా రైతుల్ని పోలీసుల బూటు కాలితో తన్నించారు. 1631 రోజుల పాటు అమరావతి ఉద్యమం కొనసాగింది.

మిగతా 2లో

### రాహుల్, సోనియాకు ఢిల్లీ కోర్టు నోటీసులు

న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి శుక్రవారం ఢిల్లీ కోర్టు కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు అధికారికంగా నోటీసులు జారీ చేసింది.నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికలో కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఆర్థిక అవకతవకలకు పాల్పడిందని ఆరోపిస్తూ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ED) దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ తర్వాత ఈ పరిణామం జరిగింది. ప్రత్యేక న్యాయ మూర్తి విశాల్ గోగ్నే ED చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకుని తదుపరి విచారణను మే 8కి వాయిదా వేసింది.

### సిడబ్ల్యూసి భేటీ.. పహల్గాం దాడి, కులగణనపై తీర్మానం!



న్యూఢిల్లీ:ఢిల్లీలో నిర్వహించిన సిడబ్ల్యూసి సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో రెండు తీర్మానాలు చేసింది. ముందుగా కులగణనపై కాంగ్రెస్ పార్టీ వాచ్‌డాగ్ పాత్ర పోషించాలని తీర్మానం చేసిన సిడబ్ల్యూసి.. తర్వాత పహల్గామ్ ఉగ్రదాడిపై తాత్సారం చేయకుండా, వెంటనే యాక్షన్‌లోకి దిగాలని మరో తీర్మానం చేసింది. కులగణనను పారదర్శకంగా చేయాలని కాంగ్రెస్ కేంద్రాన్ని డిమాండ్ చేసింది. కాగా తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని..రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో హామి ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఊహించని విధంగా మోడీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కార్ దేశవ్యాప్తంగా కులగణన చేపట్టనున్నట్లు ప్రకటించింది. దీనికి కేంద్ర కెబినేట్ కూడా ఆమోదం తెలిపింది.

## ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతి

**-అమరావతి రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా**

**-గత ప్రభుత్వం దివిసీమ ఉప్పెనలా అమరావతిని తుడిచి వేసిందని మండిపాటు**

**-మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దూసుకుపోతుందని ధీమా**

**-డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**



ప్రజాభుమి ప్రతినిధి, అమరావతి:

రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ రాజధాని రైతులపై ప్రశంసలు కురిపించారు. ఒక్క పిలుపుతో రాజధాని కోసం వేలాది ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని కోసం అమరావతి రైతులు చేసిన పోరాటానికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు. అమరావతి రైతులు కేవలం భూములు మాత్రమే ఇవ్వలేదని... రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారని అన్నారు. ధర్మ యుద్ధంలో అమరావతి రైతులు గెలుపొందారని చెప్పారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు తాము బాధ్యులుగా ఉంటామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. రాజధానిని అద్భుతంగా నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటామని చెప్పారు. ఎన్డీయే కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దివిసీమ తుపానులా అమరావతిని గత ప్రభుత్వం తుడిచిపెట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు నలిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రైతుల త్యాగాలను మర్చిపోలేమని చెప్పారు. పహల్గామ్ దుర్ఘటనలో 27 మంది మరణించారని... ఈ సమయంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ప్రధాని మోదీ అమరావతి కోసం ఇక్కడకు రావడం... అమరావతిపై ఆయనకున్న ఇష్టానికి నిదర్శనమని పవన్ అన్నారు. ఎంతో విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు అని కితాబిచ్చారు. ఎంతో దూరదృష్టితో హైదరాబాద్ లో హైటెక్ సిటీని నిర్మించిన చంద్రబాబు... ఇప్పుడు అమరావతికి శ్రీకారం చుట్టారని చెప్పారు. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు.





## పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్రధానమైన సమస్యలపై వినతి పత్రం



ప్రజా భూమి పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డులో ఉన్న ప్రధానమైన సమస్యలు పైన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శిష్టు.గోపీ, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి.ఆనందరావు మరియు మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి.సంతోష్ కుమార్.మునిసిపల్ కమీషనర్ నడిపే.రామారావు కి వినతిపత్రం సమర్పించారు.మున్సిపాలిటీ వివిధ వార్డుల పరిధిలో డ్రైనేజీలో ,రోడ్లు ప్రక్కన చెత్త పెరుకుపోవడం వలన చెత్త నుండి దుర్గంధం వ్యాప్తిచెంది మరియు దోమలు వృద్ధి చెంది అవి ప్రజలకు కుట్టడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.మున్సిపాలిటీ పరిధి వివిధ వార్డులో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలు రాక,పోకల సమయంలో ముఖ్యంగా పిల్లలు పాఠశాలలకు వెళ్ళేటప్పుడు మరియు వచ్చే సమయంలో వెంబడిస్తూ గాయపరుస్తున్నాయి.మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు వినియోగం విరివిగా జరుగుతుంది.ప్లాస్టిక్ కవర్లు వినియోగించిన తరువాత ఎక్కడకక్కడ పడివేయడం వలన ప్లాస్టిక్ కవర్లు నేలపైన పేరుకుపోయి భూమిలోకి నీరు ఇంక కుండా అడ్డంకిగా మారుతున్నాయి మరియు వాటి వల్ల పర్యావరణకు ముప్పు వాటిల్లుతుంది... కనుక తక్షణమే పై సమస్యలు పైన సరైన చర్యలు తీసుకొని ప్రజారోగ్యం కాపాడాలని చూచించడం జరిగింది. ఇందుకు కమీషనర్ గారు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బగాది.సింహాచలం,నెయ్యల.శివ, తలగాన కిషోర్,రాజేష్ మొదలగువారు పాల్గొన్నారు

# అమరావతి కేవలం ఒక నగరం కాదు ..ఒక శక్తి

మొదటిపేజీ తరువాయి

నేడు దాదాపు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశాం. ఇవి కాంక్రీట్ నిర్మాణాలు మాత్రమే కాదు... ఏపీ ఆశలకు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు వేయబోతున్నాయి. నేను వీరభద్రస్వామికి, అమరలింగేశ్వరస్వామికి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి సాష్టాంగ ప్రమాణం చేస్తూ, ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇంద్రలోకానికి రాజధాని అమరావతి... ఇప్పుడది ఆంధ్రప్రదేశ్ కు రాజధాని. స్వర్ణాంధ్ర ప్రదేశ్ కు శుభసూచకం. అమరావతి ఒక నగరం కాదు... ఒక శక్తి. ఆంధ్రప్రదేశ్ ను ఆధునిక ప్రదేశ్ గా మార్చే శక్తి... ఆంధ్రప్రదేశ్ ను అధునాతన ప్రదేశ్ గా మార్చే శక్తి. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకు అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారుతుంది. గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి విలసిల్లుతుంది. అమరావతిలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుంది. టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. కానీ నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాదులో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారులను హైదరాబాద్ పంపించి అక్కడి ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించాను. భారీ ప్రాజెక్టులు చేపట్టాలన్నా, త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనులు పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో మరెవ్వరూ లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశాను. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అమరావతి అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరించింది... ఇక ముందు కూడా సహకరిస్తుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుంది.ఆనాడు ఎన్టీఆర్ వికసిత ఏపీ కోసం కలలు కన్నారు... ఈనాడు మనందరం కలిసి ఎన్టీఆర్ కలలను నిజం చేయాలి. వికసిత భారత్ కు ఏపీ ఒక గ్రోత్ ఇంజిన్ లా ఎదగాలి. చంద్రబాబు గారూ, పవన్ కల్యాణ్ గారూ... ఇది మనం చేయాలి... మనమే చేయాలి. ఏపీలో కనెక్టివిటీ పరంగా కొత్త అధ్యాయం మొదలవుతోంది. నాయుడుపేట-రేణిగుంట హైవే అందుకు నిదర్శనం. తిరుపతి వెంకన్న దర్శనం కోసం వెళ్లే వారు ఎంతో త్వరగా ఈ రహదారిపై ప్రయాణించే వెసులుబాటు కలుగుతోంది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం వేల కోట్ల రూపాయల సాయం చేస్తోంది." అని ప్రధాని మోదీ వివరించారు.

# చంద్రబాబుపై కక్షతో అమరావతిని చంపాలని చూశారు

మొదటిపేజీ తరువాయి

270 మంది రైతులు చనిపోయారు. 3 వేల మంది పై అక్రమ కేసులు పెట్టారు. ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెంచుకున్న పెరటి మొక్క కాదు... జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. అమరావతికి శంకుస్థాపన చేసింది మన ప్రధాని నమో. ఆయన శంకుస్థాపన చేసిన దానిని ఆపే దమ్ము ఎవడికీ లేదు. 1631 రోజులు పోరాడి అమరావతిని సాధించుకున్న రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ ఖాయం!

పాకిస్థాన్ గీత దాటింది... అమాయకుల్ని చంపి చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు, వంద పాకిస్థాన్లు వచ్చినా భారతదేశం నేల పై మొలిచిన గడ్డి కూడా పీకలేరు. వంద పాకిస్తాన్లకు సమాధానం చెప్పే ఒక మిసైల్ మన దగ్గర ఉంది. ఆ మిసైల్ పేరు నరేంద్ర మోదీ. సింహం ముందు ఆటలు ఆడకూడదు. మన సింహం నమో కొట్టే దెబ్బకు వరల్డ్ మ్యాప్ లో పాకిస్థాన్ మిస్సింగ్ అని రావడం ఖాయం. పాకిస్థాన్ ఆర్మీ లో పనిచేసే వారు సెలవు పెట్టి పారిపోతున్నారు, కొంత మంది రాజీనామా చేస్తున్నారు...దటీజ్ నరేంద్ర మోదీ. నమో కొట్టే దెబ్బకి పాకిస్థాన్ దిమ్మతిరగడం ఖాయం. పాకిస్థాన్‌కు ధీటుగా సమాధానం ఇవ్వడానికి దేశం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అండగా నిలుస్తుంది.పహాల్గామ్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తున్నాను. ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు దేశం అండగా ఉంటుంది.కులగణన సంచలనాత్మక నిర్ణయం..కేంద్రం కుల గణన చేయాలని తీసుకున్ నిర్ణయం ఒక సంచలనం. ఇతరులు దశాబ్దాలుగా సంకోచించిన ఒక కీలక అంశంపై మోడీ జీ ధైర్యంగా నిర్ణయం తీసుకుని చరిత్రను తిరిగి రాశారు. అణగారిన వర్గాలకు సాధికారత కల్పించాలనే నిబద్ధ తకు లోబడి మోడీ జీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. వెనుకబడిన వర్గాల సామా జిక న్యాయం కోసం దశాబ్ధాలుగా చేస్తున్న పోరాటాలకు ఈ నిర్ణయం పరిష్కారం చూపుతుంది.జెట్ స్పీడ్ తో అభివృద్ధి వికేంద్రీకరణ..ప్రధాని నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా అమరావతి పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఇక మనకు తిరుగులేదు, అమరావతి అన్స్టాపబుల్. అభివృద్ధి వికేంద్రీకరణ జెట్ స్పీడ్ తో జరగబోతుంది. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, భోగాపురం ఎయిర్పోర్ట్, ప్రకాశం జిల్లా లో సిబిజి ప్లాంట్స్ ...ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి అన్ని రకాలుగా ప్రధాని నరేంద్ర మోదీ సహకారం అందిస్తున్నారు. మనం గతాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలి. 2014లో కట్టుబట్టలతో మనల్ని బయటకు గెంటేసారు. ఎక్కడి నుండి పరిపాలన ప్రారంభించాలో తెలియని పరిస్థితి. చంద్రబాబు గారికి సంక్షోభాలు కొత్త కాదు. ఒక పక్క సంక్షేమం - మరో పక్క అభివృద్ధి చేసి చూపించారు. అందరూ ఆమోదం తెలిపిన తరువాతే అమరావతిని రాజధానిగా ప్రకటించారు. రైతుల త్యాగంతో అమరావతి ఏర్పడింది. ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాతో పనిచేసాం. రాయలసీమను ఎలక్ట్రానిక్స్, ఆటోమైబైల్ హబ్ గా తయారు చేసాం, గోదావరి జిల్లాల్లో ఆక్వా ను ప్రోత్సహించాం, ఉత్తరాంధ్రలో ఫార్మా, ఐటీ కంపెనీలను తీసుకొచ్చాం.

ఇప్పుడు ఎపిలో డబుల్ ఇంజన్ సర్కార్..ప్రధాన మంత్రి నరేంద్ర మోదీజీకి ఆంధ్రప్రదేశ్ అన్నా, అమరావతి అన్నా ఎంతో ప్రేమ. ఇప్పుడు ఆయన ఢిల్లీ లో ఎంత బిజీగా ఉన్నారో మన అందరికీ తెలుసు. అయినా ఈ కార్యక్రమానికి వచ్చారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఎన్డీయేకి 94 శాతం సీట్లు ఇచ్చారు . మన ప్రధాని నరేంద్ర మోదీజీ ఆంధ్రప్రదేశ్ కోరిన ప్రతి కోరికను తీరుస్తున్నారు. గతంలో విశాఖపట్నం వచ్చి రైల్వే జోన్, ఎన్టీపీసి గ్రీన్, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కు శంకుస్థాపన చేసారు. విశాఖ ఉక్కును కాపాడారు. ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా పనులు తిరిగి ప్రారంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. రెండూ పవర్ ఫుల్ ఇంజిన్లు. ఒక పక్క పవర్ ఫుల్ ఇంజిన్ నమో, మరో పక్క మన చంద్రబాబు గారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారు మన చంద్రబాబు, పవనన్న. ఇక మనకు తిరుగు లేదు.


20లక్షల ఉద్యోగాల కల్పనదిశగా అడుగులు ..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే 8 లక్షల కోట్ల పెట్టుబడులు వాటి ద్వారా 5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం. 16,347 పోస్టులతో మెగా డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చాం. 1,85,000 కోట్లు పెట్టుబడి, 57 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ విశాఖపట్నం రాబోతుంది. 1,36,000 కోట్లు పెట్టుబడి, 55 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఆర్సెల్లార్ మిట్టల్ అనకాపల్లి కి రాబోతుంది. 97,000 కోట్లు పెట్టుబడి, 3 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బిపిసిఎల్ రామాయపట్నం కి రాబోతుంది. తిరుపతి జిల్లా కు ఎల్జీ ఎలక్ట్రానిక్స్, కర్నూలు, కడప, అనంత పురం కు రెన్యూవబుల్ ఎనర్జీ, ప్రకాశం కు రిలయన్స్ సిబిజి. ఉత్తరాంధ్ర కు ఫార్మా, ఐటి ఇలా అన్ని జిల్లాలను అభివృద్ధి చేయబోతున్నాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ 'నా రాజధాని' అని గర్వించేలా అమరావతిని నిర్మిస్తాం

మొదటిపేజీ తరువాయి

అమరలింగేశ్వర స్వామి ఆలయం కొలువైన పుణ్యభూమిగా, శాతవాహనుల రాజధానిగా, బౌద్ధుల ఆధ్యాత్మిక కేంద్రం గా, కృష్ణమ్మ తీరాన విలసిల్లిన అమరావతిని రాజధానిగా ఎంపిక చేశాం.• అమరావతి కేవలం ఒక నగరం కాదు... 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల సెంటిమెంట్.ప్రజల ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వానికి, ఆశలకు, ఆకాంక్షలకు ప్రతి ప్రపంచంలో ఎన్నడూ లేని విధంగా 29 వేల మంది అన్నదాతలు, 34 వేల ఎకరాలు రాజధానికిచ్చారు.అద్భుత రాజధాని నిర్మాణం తలపెడితే....తరువాత వచ్చిన ప్రభుత్వం విధ్వంసం చేసింది. నాటి ప్రభుత్వ దమనకాండ పై రైతులు, రైతు కూలీలు, మహిళలు తిరుగులేని పోరాటం చేశారు.ఈ సమయంలో జరిగిన న్యాయ పోరాటంలో న్యాయస్థానాలు అమరావతిని బతికించాయి.2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరిపోసుకుంది. 10 నెలల్లో సవాళ్లను అధిగమించి, కేంద్ర సహకారంతో, మోదీజీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించాం.నేడు మోదీ గారి చేతుల మీదుగా అమరావతి పనులను రీ స్టార్ట్ చేస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా 'నా రాజధాని అమరావతి' అని చెప్పుకునేలా నిర్మిస్తాం.

2015లో ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన రాజధానిని విధ్వంసం చేశారు...మళ్లీ నేడు మీ చేతుల మీదుగా పనులు ప్రారంభించాం...రేపు మీరే మళ్లీ ప్రారంభోత్సవం చేయాలని కోరుతున్నాం.ఒకే రోజు రూ.49,000 కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేసుకున్నాం.వీటికి అదనంగా రూ.5,028 కోట్లతో చేపట్టే 9 కేంద్ర ప్రాజెక్టులకు శంకు స్థాపన చేశారు.అలాగే, రూ.3,680 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 8 జాతీయ రహదారులను ప్రధాని ఈ రోజు ప్రారంభించారు.మరో రూ.254 కోట్లతో నిర్మించిన 3 రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. అమరావతి, కేంద్ర ప్రాజెక్టులు కలిపి మొత్తం రూ.57,962 కోట్ల విలువైన 94 ప్రాజెక్టులకు




ఈరోజు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. వరల్డ్ క్లాస్ క్యాపిటల్ :బ్లూ అండ్ గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుంది. 30 శాతం ప్రాంతం పచ్చదనం, జలవనరులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం. నవ నగరాలను రాజధానిలో భాగంగా ఉంటాయి. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ గారు పలు సూచనలు చేశారు. వాటిని అమలుచేస్తాం.

ఇన్నర్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్, well planned city గా, భవిష్యత్ నగరంగా అమరావతి ఉంటుంది. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుతో అన్ని ప్రపంచ దేశాలకు కనెక్టివిటీ పెంచుతాం.ప్రపంచ స్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్ గా ఉండబోతోంది.మోదీ గారు సూచించిన జపాన్ మియావాకీ తరహా పచ్చదనం పెంచే విధానాన్ని అమలు చేస్తాం. Utilities అన్నీ వయాడక్ట్ పద్ధతిలో అందిస్తాం. గ్రీన్ ఎనర్జీతో పర్యావరణ అనుకూలంగా రాజధాని.ఇన్ లాండ్ వాటర్ వేస్, సైక్లింగ్ ట్రాక్స్, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం, వాకింగ్ పాత్ తీసుకువస్తాం.XLRI బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నాం.అభివృద్ధి వికేంద్రీకరణ మన సిద్ధాంతంరాజధాని మాత్రమే కాదు... 26 జిల్లాల్లో ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతాం. 2014-19 మధ్య కేంద్ర ప్రభుత్వ సంస్థలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేశాం.కేంద్ర సహకారంతో 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం.

రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తాం. నాలెడ్జ్, ఫైనాన్సియల్ క్యాపిటల్ విశాఖకూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు మొదలు అయ్యాయి.విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టేందుకు కేంద్రం రూ. 11,440 కోట్లు ప్యాకేజ్ ప్రకటించింది.గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖకు వస్తున్నాయి.రూ.1.43 లక్షల కోట్లతో అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీని అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేయబోతున్నాం. రాయలసీమ దశ మారుతోంది:వెనుకబడిన రాయలసీమపై మరింత ఫోకస్ పెట్టాం. కేంద్ర మద్దతు కోరుతున్నాం.సీమలో డిఫెన్స్ సంస్థలు, కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రధాని సాయం కోరుతున్నాం. లేపాక్షి-ఓర్వకల్ కారిడార్ లో ఏరోస్పేస్, ఆటోమొబైల్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జి ప్రాజెక్టులు తీసుకువస్తాం.

రామాయపట్నంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తుంది. తిరుపతిని అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా విస్తరిస్తాం. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌లకు ఇప్పటికే కేంద్రం నిధులు కేటాయించింది.రాష్ట్ర ప్రజల కోసం ప్రణాళికతో పనిచేస్తున్నాం. మీ సహకారం, సాయంతో స్వర్ణాంధ్ర సాధిస్తాం. విశాఖలో NTPC ప్రాజెక్టు కు మీరు శంకుస్థాపన చేశారు...నేడు అమరావతి పనులను ప్రారంభించారు.రేపు రాయలసీమ లో వచ్చే ప్రాజెక్టులను కూడా మీ చేతుల మీదుగా మొదలుపెట్టాలని మేం కోరుతున్నాం. రాష్ట్రం పట్ల మీరు చూపే ఆదరణకు మరో మారు ధన్యవాదాలు తెలుపుతున్నాను.జై అమరావతి.... జై ఆంధ్రప్రదేశ్..జై హింద్"అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

## ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికిన ముఖ్యమంత్రి

ప్రజాభూమిప్రతినిధి,గన్నవరం:

అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభించి తిరుగు ప్రయాణమైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం కార్యక్రమం ముగించుకుని శుక్రవారం సాయంత్రం భారత ప్రధానమంత్రి అమరావతి నుంచి హెలికాప్టర్లో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సాయంత్రం 06:07 గంటలకు చేరుకున్నారు. పార్టీ నాయకులు, అధికారులతో ముచ్చటించిన అనంతరం సాయంత్రం 06:44 గంటలకు భారత ప్రధాని ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి న్యూఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ పీక్కి నాగేంద్ర, బిజెపి మాజీ విస్తారక్ పొనంగి సంతోష్ పవన్, కొవ్వూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాట్లా వీరాంజనేయులు, బిజెపి సీనియర్ కార్యకర్త పెనుమాక శేషగిరిరావు, పశ్చిమగోదావరి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ఐ శ్రీదేవి, పశ్చిమగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ పులపర్తి వెంకటేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీలు అల్లూరి సాయి దుర్గరాజు, కోమటి రవికుమార్, జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ కిషోర్, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీలు నగరపాటి వెంకట సత్యనారాయణ, కోటప్రోలు నాగ వెంకట కృష్ణారావు, నడపన ధన భాస్కరరావు, కట్ట సత్యనారాయణ ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.భారత ప్రధానమంత్రికి వీడ్కోలు పలికిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.

## తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల నియామకం

ప్రజాభూమి పలాస:

ఎమ్మెల్యే గౌతు శిరీష అదేనుశారం వజ్రపుకొత్తూరు మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణ ప్రక్రియ గురువారం క్లస్టర్ ఇంచార్జ్ కణితి సురేష్ గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో బెండివూరుపంచాయితీలో పార్టీ సంస్థాగత కమిటీల నియామక కార్యక్రమం జరిగింది. గ్రామ అధ్యక్షులు: దాసరి దసరీదిఉపాధ్యక్షులు:సిస్టు సారధి నాయుడప్రధాన కార్యదర్శి: అల్లాడి చిట్టిబాబు కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి దుర్యోధన, పేరాడ



వెంకటరమణ, కొర్ల జగన్నాథరావు, అల్లరి ధనలక్ష్మిగ్రామ కార్యదర్శులు: కుసుమూరు సింహాచలం, కరణ్ జగ్గారావుకోశాధికారి: గుజ్జల దామోదర్ రావు తెలుగు యువత:వయలిపల్లి బాలకృష్ణ ఐ టీడీపీ: దాసరి లక్ష్మణరావుతెలుగు రైతు: దాసరి దండాసీ తెలుగు మహిళ: కోరానన్న మహాలక్ష్మ బీసీ సెల్: పాలవలస రామారావబూత్ కన్వీనర్:గుజ్జల వాసుదేవు బూత్ కో కన్వేర్(247) : ఉరూటి ముకుందరావు బూత్ కన్వేర్(246): రాళ్ల తిరుపతిరావు బూత్ కో కన్వేర్ : రెల్ల ప్రశాంత్ కుమార్బూత్ కన్వేర్(248): తమినన్న భీమారావుబూత్ కో కన్వేర్:నీటి పల్లి తాతయ్యబూత్ కన్వేర్(249): బొచ్చ రామారావు బూత్ కో కన్వే:పాలవలస మహంధాత కార్యకర్తలతో సమావేశమయ్యారు. అనంతరం సభ్యులుగా ఎన్నుకున్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు.

## వచ్చే ఏడాది జనవరి 1న అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

క్వాంటం కంప్యూటింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ముందువరుసలో నిలపాలని పట్టుదలగా ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు... 2026, జనవరి 1న అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. శుక్రవారం ఉండవల్లి నివాసంలో ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS), లార్సన్ & టూబ్రో (L&T) సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకుంది. దీంతో అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక రోజు :

ఎంవోయూ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 1990లలో దేశంలో ఐటీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ కీలకంగా నిలిచిందని, ఇప్పుడు దేశంలో క్వాంటమ్ విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తుందని అన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో జరిగిన ఒప్పందం 'ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కే కాదు, భారతదేశానికి కూడా చారిత్రాత్మకం' అని ముఖ్యమంత్రి అన్నారు. 'క్వాంటమ్ కంప్యూటింగ్' భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు పునాది అవుతుందని చెప్పారు. సాంకేతికరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని, అయితే వాటిని అందిపుచ్చుకోవడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు.

అవసరాలన్నీ క్వాంటం కంప్యూటింగ్‌పైనే ఆధారపడి ఉంటాయని అందుకే అమరావతిని క్వాంటం వ్యాలీ చేయాలనుకున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సిలికాన్ వ్యాలీ తరహాలో క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దాలని ఐబీఎం, టీసీఎస్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవాన్ని గుర్తుచేస్తూ, క్వాంటమ్ వ్యాలీ తక్కువ సమయంలోనే నిర్మించవచ్చన్నారు. ఇప్పటికే ఎల్&టీకి స్థలాన్ని కేటాయించామని, మౌలిక వసతులను అత్యంత వేగంగా అభివృద్ధి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒక కమిటీ నిర్మాణం పురోగతిని పరిశీలిస్తే, మరొక కమిటీ వ్యవస్థ అభివృద్ధిపై దృష్టి సారిస్తాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి త్వరలోనే ఈ ప్రాజెక్టును సవివరంగా తెలియజేస్తామన్నారు.

క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు :

భారతదేశంలో ఐబీఎం క్వాంటం సిస్టం 2 స్థాపన, దేశ క్వాంటం ప్రయాణానికి కీలక మలుపు కానుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - టీసీఎస్‌తో కలిసి పని చేయడం వల్ల క్వాంటం అల్గోరిథం అభివృద్ధి వేగవంతం అవుతుందని ఐబీఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. క్వాంటం, క్లాసికల్ సిస్టమ్‌లను కలిపిన హైబ్రిడ్ కంప్యూటింగ్ ద్వారా జీవశాస్త్రం, మెటీరియల్స్, క్రిప్టోగ్రఫీ వంటి రంగాల్లో విప్లవాత్మక ఫలితాలు సాధించవచ్చని ఇది ఒక కీలక ఘట్టమని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టీసీఎస్ తొలిసారి రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు బీజం వేసిందని టీసీఎస్ ప్రతినిధులు వి. రాజన్న, సి.వి. శ్రీధర్ గుర్తు చేశారు.

క్వాంటం వ్యాలీ ద్వారా పరిశోధన, అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. COIN నెట్‌వర్క్ ద్వారా 17 రాష్ట్రాల్లో 43 కేంద్రాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతుందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది రెండో క్వాంటం విప్లవమని, ఈవీ బ్యాటరీల నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు దీని ఉపయోగాలు విస్తృతంగా ఉంటాయని ఐబీఎం వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్ అన్నారు. తాజా ఒప్పందంతో అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడినట్టయ్యింది. క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలకు ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ కేంద్రంగా మార్చడం ద్వారా పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం.

ప్రజాభూమి



# మీ ప్రభుత్వ హయంలో జరిగిన ప్రమాదాలు కూడా రాజకీయ హత్యలేనా!?

## వైసీపీని నిలదీసిన గంటా

ప్రజా భూమి విశాఖ జిల్లా



చందనోత్సవంలో సింహాచలం కొండపై గోడ కూలిన సంఘటనలో మరణాలు రాజకీయ హత్యలైతే.. వైసీపీ హయంలో జరిగిన ప్రమాదాల్లో చోటు చేసుకున్న మరణాలు కూడా రాజకీయ హత్యలేనా!బాధిత కుటుంబాలకు ఫార్మా కంపెనీలు ఇచ్చే నష్ట పరిహారంతో చందనోత్సవం గోడ కూలిన ఘటన పరిహారాన్ని పోల్చడం సరికాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎసెన్షియా ఫార్మా, సినర్జీ యాక్టీవ్ కంపెనీ ప్రమాదాల్లో మృతులకు రూ. కోటి చొప్పున పరిహారాన్ని అందించాం.వైసీపీ అధికారంలో ఉండగా ఆక్సిజన్ అందక రుయా ఆస్పత్రిలో 11 మందికి.. దేవీపట్నం బోట్ ప్రమాదంలో 12 మందికి.. అన్నమయ్య ఆనకట్ట గేట్లు కూలి 39 మందికి రూ.10 లక్షల చొప్పున మాత్రమే వైసీపీ ప్రభుత్వం పరిహారాన్ని అందించిన విషయాన్ని ఆ పార్టీ నాయకులు గుర్తు చేసుకోవాలి.బాధ్యత గల రాజకీయ పార్టీగా వైసీపీ నాయకులు నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాల్సి ఉండగా.. సున్నితమైన చందనోత్సవం దుర్ఘటనను కూడా రాజకీయ లబ్ధికి వాడుకోవడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం

రూ. 25 లక్షల పరిహారం తీసుకున్న మృతుల కుటుంబీకులకు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.75 లక్షల బ్యాలెన్స్ ఇస్తామని బాధితులను బాధ పెట్టేలా జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం సరికాదు. మొన్నటి ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితమై ఘోర ప్రభావాన్నిమూటగట్టుకున్న వైసీపీ త్వరలోఅంతర్ధానమైపోయే పార్టీ. జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారని పగటి కలలు కంటున్నారసింహాచలం కొండపై గోడ కూలిన ప్రాంతం గ్రామ బలిహరణం ఆవల ఉన్నప్పటికీ.. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని వైదిక సంప్రదాయం ప్రకారం అవసరమైన అన్ని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శాంతి హెూమం కూడా చేయనున్నారు. సంప్రోక్షణ చేయలేదు.. శుద్ధి చేయలేదు.. అని వైసీపీ నాయకులు ప్రకటనలు చేసి భక్తులను అయోమయానికి గురి చేయవద్దు.దేవాలయాల పట్ల.. హిందూ సంప్రదాయాల పట్ల జగన్మోహన్ రెడ్డి తీరు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ప్రసాద స్వీకరణ.. అక్షింతల విషయంలో ఆయన వైఖరిని అందరూ చూశారు .సింహాచలం దేవస్థానంలో ప్రసాద్ స్కీం 2022 డిసెంబర్ 12 వ తేదీన మంజూరైంది. 24 నెలల్లో ఆ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అధికారంలో ఉన్నంత వరకూ 5 శాతం పనులు కూడా చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రసాద్ స్కీం పనులు వేగవంతం చేశాంసింహాచలం కొండపై గోడ ప్రమాదంలో బాధ్యులు ఎంతటి వారైనా కఠినమైన చర్యలుంటాయ అమరావతిలో ప్రధాని కార్యక్రమానికి ఆహ్వానం అందలేదన్న ప్రచారం తప్పు. ఆహ్వానం అందింది. ముందుగా ఏర్పాటు చేసుకున్న స్థానిక కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉన్నందున వెళ్లలేకపోయా.మృతుల ఒంటిపై బంగారం మాయమైందని సమాచార లోపం వల్ల పత్రికల్లో వార్తలు వచ్చాయి. పోస్టుమార్టం సమయంలో ఆ వస్తువులను జాగ్రత్త పరిచిన వైద్య వర్గాలు బంధువులకు అప్పజెప్పడం జరిగింది.సమావేశంలో కార్పొరేటర్లు పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, పార్టీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఖర్చులకు రూ.5,000 అందజేత

## "వాసుపల్లి" ఔదార్యంపై ప్రశంసలు

ప్రజా భూమి విశాఖ జిల్లా



దక్షిణ నియోజకవర్గ పేదల పాలిట ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పేగు క్యాన్సర్ పేషెంట్ కు రూ. 5,000 అందజేసి మరో సారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం 27వ వార్డుకు చెందిన రావాడ సత్యారావు పేగు క్యాన్సర్ పేషెంట్ కు రూ 5,000 సొంత నగదు మెడికల్ ఖర్చులకు అందజేశారు. 20 ఏళ్లుగా ప్రజా సేవలో ఉంటూ అధికారంలో ఉన్నా లేకున్నా ఒకేలా తన సేవలు కొనసాగిస్తున్న ఏకైక నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ అని సాయం పొందిన బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ వైద్యం అందించాలన్న సంకల్పంతో వైయస్సార్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెడితే ఆయన వారసుడిగా జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీలో మరిన్ని సేవలు విస్తృతం చేసిన జననేత ఆదర్శంగా తన ఆర్థిక సాయం కొనసాగిస్తున్నానని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. పేద ప్రజలకు అండగా ఉండటమే వైఎస్ఆర్సిపి లక్ష్యం అని, త్వరలో అధికారంలోకి వచ్చిన వెంటనే తన సేవలు మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో 34 వ వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, మాజీ కార్పొరేటర్ మరియు విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ పద్మనాభం అమ్మాజీ,విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రెటరీ గురజాపు రవి, 27 వ వార్డ్ వార్డ్ అధ్యక్షులు నీలపు సర్వేశ్వర రెడ్డి, 29 వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,33వ వార్డ్ అధ్యక్షులు ముత్త బత్తుల రమేష్,39 వ వార్డ్ అధ్యక్షులు మరియు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులు సువార్త రాజు, సౌత్ వైయస్సార్ టిఎన్టియుసి అధ్యక్షులు రాజుపాత్రుడు,సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సంస్కృత విభాగం అధ్యక్షులు సూర్య నాయుడు ఏరిన్నమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కృష్ణ కుమార్ రెడ్డి, కృష్ణంరాజు,సాగర్, రాము మాస్టర్నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ని మర్యాదపూర్వకంగా కలసిన డిసిసిబి చైర్మన్ శ్రీ కోన తాతారావు

ప్రజా భూమి విశాఖ జిల్లా



జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ని శివాజీ పాలెం కార్యాలయం లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ సభ్యులు, ( కోన తాతారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పెద్దలు తాతారావుకి శాలువా వేసి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రావడానికి కృషి చేసిన పార్టీ శ్రేణులకు , ప్రజలకు సహకారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి.. ఆంధ్రుల ఆత్మగౌరవం, అభివృద్ధి, భవిష్యత్ ఆశయాలకు ప్రతీక: ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము



"అమరావతి.. ఇది కేవలం రాజధాని పునర్నిర్మాణం మాత్రమే కాదు.. మన ఆత్మగౌరవం అభివృద్ధి, భవిష్యత్ తరాల ఆశయాలకు ప్రతీక" అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రుల రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభం సందర్భంగా దేశ ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్న బహిరంగ సభలో రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులతో పాటు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి మళ్లీ ప్రాణం పోసిన గొప్ప సంఘటనకు నేడు చరిత్ర సాక్షిగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానంతో, భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరైన ఈ అమరావతి పునఃనిర్మాణ కార్యక్రమంలో నేను, నా తోటి ప్రజాప్రతినిధులతో కలిసి హాజరవడం గర్వకారణంగా ఉందన్నారు. ఎన్నో త్యాగాలు, కలల వెనుక నిలిచిన మన అమరావతి మళ్లీ నిలబడే రోజు వచ్చిందంటే.. అది ప్రతి ఆంధ్రుడి గుండెకు హత్తుకునే విషయమేనన్నారు.

# శభాష్ టీమ్ ఎన్టీఆర్..

- సమష్టి కృషితో అమరావతి పునఃప్రారంభం కార్యక్రమం విజయవంతం
- మంచి ఫలితాలిచ్చిన మైక్రో లెవెల్ ప్లానింగ్
- మండల, జిల్లాస్థాయి నోడల్ అధికారులకు అభినందనలు
- కీలక సేవలందించిన కమాండ్ కంట్రోల్ కేంద్రం (సీసీసీ)
- సీసీ టీవీ దృశ్యాల ద్వారా నిరంతర పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

రాష్ట్ర చరిత్రలో కీలక ఘట్టమైన నవ్య రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో టీమ్ ఎన్టీఆర్ చేసిన కృషి ప్రశంసనీయమని, కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సుల్లో వచ్చిన వారు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది పడకుండా విజయవాడలో ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసిన ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, తాగునీరు వంటి వాటిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా వేసవి నేపథ్యంలో ప్రత్యేకంగా తాగునీటి పాయింట్లు, మజ్జిగ పాయింట్లు ఏర్పాటుచేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయ సాధనకు, ఎక్కడైనా ఏ విషయంలోనైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే సరిదిద్దేందుకు కలెక్టరేట్లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని (సీసీసీ) ఏర్పాటు చేశారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, ట్రాఫిక్, పురపాలక తదితర శాఖల అధికారులు



కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఉండి నిత్యం క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని సమన్వయం చేశారు. కలెక్టర్ లక్ష్మీశ సైతం కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి నిరంతరం పరిస్థితిని సమీక్షించడంతో పాటు క్షేత్రస్థాయిలో సుడిగాలి పర్యటనలు చేశారు.కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మాట్లాడుతూఎంఐపీ, వీవీఐపీ, వీఐపీ తదితరులకు విజయవాడలో వసతి కల్పించడం, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం, విజయవాడకు వచ్చిన బస్సులు ఏయే మార్గాల్లో వెళ్లాల్లో సరైన విధంగా దిశానిర్దేశం చేయడం, విశాఖపట్నం, మన్యం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి భోజనం, తాగునీరు అందించడం వంటివి చేశామన్నారు. ప్రతి బస్సు పార్కింగ్ ఎక్కడ చేయాలనేది కూడా స్పష్టంగా సూచనలు జారీచేశామన్నారు. వెస్టర్న్ బైపాస్, సర్వీసు రోడ్లను కూడా ఉపయోగించుకున్నట్లు తెలిపారు. ఎక్కడా భోజనం, తాగునీటికి కొరత అనే మాట లేకుండా చూశామన్నారు. కార్యక్రమం అనంతరం దూరప్రాంతాలకు తిరిగివెళ్తున్న వారికి రాత్రి భోజనం కూడా అందించినట్లు తెలిపారు. మండల, జిల్లాస్థాయి నోడల్ అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు కార్యక్రమంలో కీలక భాగస్వాములై సేవలందించారని.. వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి అధికారులు, మంత్రివర్యుల బృందం సహకారంతో పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రణాళిక ప్రకారం పనిచేసి విజయవంతం చేసినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

# అడ్డకొండ భూమి నిరుపేదలకు దక్కేవరకు రాజీలేని పోరాటం!

## -ఆపరేషన్ కగార్ ని వెంటనే ఆపాలి!

## -ఎపి ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రమేష్ డిమాండ్

ప్రజా భూమి గండెపల్లి

మేడే వారోత్సవాల్లో బాగంగా గండెపల్లి మండలం కె గోపాలపురం గ్రామంలో ఎపి ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దేశంలో ఎర్రజెండా నాయకత్వంలో అనేక తిరుగుబాట్లు జరిగాయని భూమి సమస్య ప్రతిపాదికన దున్నే వానికి భూమి అనే నినాదంతో లక్షలాది ఎకరాల భూమిని పీడిత ప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాదని ఆయన కొనియాడార కె.గోపాలపురం-మల్లిసాల గ్రామాల మధ్యలో ఉన్న సర్వే నెంబరు 353లో గల 508 ఎకరాల ప్రభుత్వ పోరంబోకైన అడ్డ కొండ భూమిని నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలనిఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దశాబ్దాలుగా అనేక పోరాటాలు చేస్తూ కుట్ర కేసులు,దాడులను ఎదుర్కొంటున్న నేటికీ ఈ సమస్య పరిష్కారంలో అధికారులు-పాలకులు చొరవ చూపకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తక్షణం నిరుపేదలకు పట్టాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.-బిజెపి అధికారం చేపట్టాక దేశభక్తి




ముసుగులో మెజార్టీ ప్రజలను రెచ్చగొట్టి మైనార్టీ, దళిత,గిరిజనులపై దాడులు చేయిస్తూ,అటవీ సంపదను, ఆదివాసులను కాపాడుతున్న ప్రజా ఉద్యమకారులపై ఉక్కు పాదం మోపుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఆదివాసులను ఊచకోత కోస్తూ అటవీ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ఆలోచనను విరమించుకోవాలని అలాగే ఆపరేషన్ కగార్ ని నిలిపి వెసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశార ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె. సతీష్ ఎపి ఆర్ సి ఎస్ నాయకులు డి. సురేష్ గ్రామ నాయకులు వేమగిరి వెంకటేశులు, కోడి కృష్ణ, లాజరు,పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 2వ తేదీ నుంచి వచ్చేనెల 10వ తేదీ వరకు జరిగే కిషోర్ వికాసం వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపేట లో ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పూర్ణిమ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం వేసవి శిబిరాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం జగ్గంపేటలోని తెలుగు సమైక్య కార్యాలయ ఆవరణంలో సిడిపిఓ పూర్ణిమ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్ వి వి సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ కౌమార బాలికల సమస్యలు, నా పోషన్ అవసరాలు, పిల్లల సంరక్షణ, చిన్నపిల్లల అక్రమ రవాణా, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. అదే విధంగా బాల్యవివాహాల నిషేధ చట్టం, ఆత్మరక్షణ మొదలైన అంశాలను వివరించారు. నెలరోజుల పాటు జరిగే ఈ వేసవి శిబిరం ద్వారా నేర్చుకున్న అంశాలు మీ భావి జీవితంలో ప్రతి అడుగులోను నెమరు వేసుకొంటూ ఆత్మ స్థైర్యం తో ముందడుగు వెయ్యాలన్నారు. ఈ ప్రయాణం లో ఎప్పుడు ఎలాంటి అవసరం ఏర్పడిన. మీ నేస్తం 112, women help line 181, child line 1098 call చేయాలని ఆయన తెలిపారు. అనంతరం పెద్దాపురం DSP శ్రీహరి రాజు మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా పోలీసులు కీలకపాత్ర వహించి ఈ వేసవి శిబిరం లో కిశోరి బాలికలకు ట్రైన్ చేసి చదువు వైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగ్గంపేట CI శ్రీనివాసరావు, SI రఘు నాద రావు, MPDO చంద్రశేఖర్,DCPO. వెంకట్రావు మాట్లాడుతూ గ్రామంలో శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు మీటింగ్ లు ఏర్పాటు చేసి మినిట్స్ అన్ని డాక్యుమెంటేషన్ చేసి. సాధన APPలో UPLOAD చేయాలని 12 మీటింగ్ లు ఏర్పాటు చేయాలని 04.06.2025 నుండి 10.06.2025 వరకు. ఈ మధ్యలో బాలల గ్రామ సభ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు, ANM, ASHA, అంగన్వాడీ టీచరు, VOA లు కిశోరి బాలికలు సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు..

# రాజధాని పున:నిర్మాణంతో బావితరాలకు బంగారు భవిష్యత్ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

## అమరావతిలో జరిగే ప్రధాని మోది సభకు బయలుదేరిన బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా దూరదృష్టి ఉన్న గొప్ప నాయకుడని, ఒక ప్రత్యేకమైన ప్రణాళికలో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి భావితరాలకు ఉపయోగపడేలా అన్ని సౌకర్యాలు, ప్రపంచ స్థాయి వసతులతో నిర్మాణం చేస్తున్నారని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అమరావతిలో జరిగే అమరావతి పునర్నిర్మాణ ప్రారంభ సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి 14 బస్సులలో కార్లలోను 800 మంది బయలుదేరి వెళ్లారు. ఈ బస్సులకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ చంద్రబాబు గతంలో హైటెక్ సిటీ వంటి నగరాలను అభివృద్ధి చేశారని తద్వారా ఎన్నో వేల కోట్ల టర్నోవర్ జరిగి వేల మందికి ఉద్యోగ, ఉపాధి కలిగిందన్నారు. మాజీ సీఎం జగన్ పెట్టుబడులు పెట్టించేందుకు ఆసక్తి కనబరచలేదని, దీంతో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయామన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధికి తిరిగి ప్రాణం పోసేలా వ్యవస్థలను పునరుద్ధరించేందుకు లక్ష కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ కూటమి ప్రభుత్వం రూపొందించింది అన్నారు. 65 వేల ఎకరాల్లో 217 కిలోమీటర్లకు 8 లేన్ వెడల్పు, 52 రోడ్లపై 8 వేల కోట్లు పెట్టి రాజధాని అనుసంధాన రహదారులవైపు పరుగులు తీస్తోందన్నారు. రాజధాని అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ అభినందనీయమన్నారు. రాజధానిలో పునర్నిర్మాణ పనులకు రూ.48 వేల కోట్ల వ్యయంతో ప్రణాళికలు రూపొందించార ని తెలిపారు. ప్రాథమికంగా, మొదటి దశలో




15 వేల కోట్ల నిధులు మంజూరు కాగా జాతీయ జర్మనీ డెవలప్మెంట్ బ్యాంకు సహకారంతో 5 వేల కోట్ల నిధులు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా రాజధాని నిర్మాణంలో 52 రోడ్ల విస్తరణ పనులు మొదలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ సీఎం జగన్ హయాంలో రాజధానికి కులముద్ర వేసి నిర్వీర్యం చేశారన్నారు. చంద్రబాబు హయాంలో నిర్మించిన అసెంబ్లీ సచివాలయంలో కూర్చుని జగన్ తప్పుడు ప్రచారం చేసేవారన్నారు. ఈరోజు ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని నవీన్ తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత రాజధాని నిర్మించే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని నవీన్ ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పైడిపాల సూరిబాబు, బస్వా చిన్నబాబు, సర్పంచులు బుసాల విష్ణుమూర్తి, సర్వసిద్ధి లక్ష్మణరావు, తొట్టిపూడి నాగేశ్వరరావు, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, బొదిరెడ్ల సుబ్బారావు, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రోటోకాల్ ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి,గన్నవరం:

అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం సందర్భంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన ప్రోటోకాల్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల ప్రకారం జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫరీన్ జైద్, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గుడివాడ, ఉయ్యూరు కొవ్వూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు జి బాలసుబ్రమణ్యం, బివిఎస్ హేలా షారోన్, రాణి సుస్మిత, ఎస్సీ సంక్షేమ సాధికార అధికారి షేక్ షాహిద్ బాబు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎంకేఎల్ రెడ్డి, గన్నవరం ఎయిర్పోర్ట్ ఆపరేషన్స్ హెడ్ వినీత్ కుమార్, సహాయ మేనేజర్ శ్రీలేఖ పర్యవేక్షించారు. విమానాశ్రయంలో ప్రధానమంత్రికి స్వాగత వీడ్కోలు పలికేందుకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఇతర రాజకీయ ప్రముఖులకు ఎలాంటి లోటు పాట్లు రాకుండా అవసరమైన ఏర్పాట్లను వారు కల్పించారు. అదేవిధంగా స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) ఉన్నతాధికారులు, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రధానమంత్రి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమరావతిలో జరిగిన ప్రత్యక్ష కార్యక్రమాన్ని వారు వీక్షించేందుకు వీలుగా వెయిటింగ్ హాల్లో టీవీలను ఏర్పాటు చేశారు.

# మన్యం బంద్ ప్రశాంతం

ప్రజాభూమి,బుట్టాయగూడెం



గిరిజన డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసి గిరిజన, ప్రజా సంఘాలు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త మన్యం బంధు బుట్టాయిగూడెం మండలంలో ప్రశాంతంగా ముగిసింది. పశ్చిమ ఏజెన్సీలో శుక్రవారం జరిగిన ఈ బంద్ కి సిపిఎం జిల్లా కార్యదర్శి రవి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు నాగమణి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శిఎ.రవి మాట్లాడుతూ ఆదివాసి నిరుద్యోగ యువతకు జీవో నెంబర్.3 రద్దు కావటంతో ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీలో గిరిజన నిరుద్యోగ యువతకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంత ఉద్యోగాలను స్థానిక గిరిజనులకు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. గిరిజన ప్రాంత ఉద్యోగాలు అన్ని స్థానిక గిరిజనులకే ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ. ఈ మన్యం బంద్ కు ప్రజలంతా సంపూర్ణ మద్దతు తెలిపారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలో గిరిజనులకు కేటాయించిన ఉద్యోగాలను మినహాయించి ప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉదయం 5:00 నుంచే బంద్ కార్యక్రమం మొదలైందని చెప్పారు. ఈ కార్యక్రమంలోని పోలోజు నాగేశ్వరావు కారం ముత్యాలరావు. భీమరాజు. చంద్రు బుల్లమ్మ. అనుష. తాటి అన్నపూర్ణ. తాటి రాంబాబు. శ్రీను. పృథ్వీరాజ్, తదితరులు హాజరయ్యారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలి.

## మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



గిరిజన నిరుద్యోగ యువతి కోసం ప్రభుత్వం ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం దుద్దుకూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో జీవో నెం.3 కి ప్రత్యామ్మయంగా జీఓ కోసం గిరిజన సలహా మండలి కమిటీ సభ్యులు అందరం కలిసి తీర్మానించినట్లు చెప్పారు . ఈ తీర్మానాన్ని గవర్నర్ కు కూడా పంపించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం గిరిజన నిరుద్యోగ యువతకు ప్రత్యేక డి ఎస్ సి ప్రకటించాలన్నారు. ఇచ్చిన హామీ నీ తుంగలో తొక్కడం వల్ల గిరిజన నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మన్యం బంద్ కు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు.

# సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన సిహెచ్. రాజయోగి.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



కోట రామచంద్రపురం గిరిజన సహకార సంస్థలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్. రాజయోగికి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి లభించింది. ఆమేరకు నేడు వైజాగ్ లో జీసీసి సంస్థ ఎండీ, చైర్మన్ ల చేతుల మీదుగా రాజయోగి పదోన్నతి పత్రాన్ని అందుకున్నారు. పదోన్నతి పొందిన రాజయోగిని పలువురు సహోద్యోగులు, మిత్రులు అభినందించారు.

# పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలి

## ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ పిలుపునిచ్చారు. 139వ మే డే సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు) అనుబంధ సంఘం ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దొరమామిడిలో శుక్రవారం మేడే వారోత్సవాలలో భాగంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పాకిరం రాజేష్ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల హక్కులను హరించి వేస్తున్నారని, ముఖ్యంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి బహిరంగంగా యాజమాన్యాలకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం కోసం మతాల పేరిట రెచ్చగొడుతున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనా పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని పుణరుద్దరిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదని విమర్శించారు. ఈ కార్యక్రమానికి వడ్లమూడి వెంకటేశ్వరరావు, కె.నాగరాజు, కె.శ్రీను, భాను, జెడ్డి సురేష్, కొమరం నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# వేలేరుపాడు మండల సిపిఐ పార్టీ నూతన మండల కమిటీ ఎంపిక

## మండల కార్యదర్శిగా బాడిస రాము మరోసారి ఎంపిక

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండల సిపిఐ పార్టీ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. మండల కార్యదర్శిగా రెండవసారి బాడిశ రాము, సహాయ కార్యదర్శిగా పిట్టా ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 55 మందితో మండల కమిటీ ఏర్పడగా 17 మంది కార్యవర్గంలో తీసుకున్నారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వెనుతిరగని పోరాటం చేస్తామని, ముఖ్యంగా పోలవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలపై దపతపాలుగా పోరాటాలు చేస్తామని నూతన కార్యదర్శి బాడిస రాము పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉన్న ప్రత్యేక చట్టాలను అమలు చేసే విధంగా, పోడు భూములకు పట్టాల కొరకు ఆదివాసి సంఘాలను కలుపుకొని పోరాటాలు చేస్తామని సహాయ కార్యదర్శి పిట్టా ప్రసాద్ అన్నారు. ఈ మహాసభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఏపీ జి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామని, జెవి రమణ రాజు, మై సాక్షి వెంటాచారి ,బాబు రావు, పిట్టా వీరయ్య, కాట వెంకటేశ్వర్లు, కురిమల వెంకటేశ్వర్లు, యర్రా మధు, బంధం నాగేశ్వరావు, మడివి కామయ్య, బంధం అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సబకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునంర్మాణం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు తరలి వెళుతున్న జీలుగుమిల్లి మండలం బిజెపి నాయకులు. జిల్లా ప్రధాన కార్యదర్శి చారితిప్రసాద్ ఆధ్వర్యంలో అమరావతికి తరలివెళ్లిరు. సభకు తరలి వెళ్లిన వారిలో బిజెపి పూర్వపు అధ్యక్షులు కేఎల్వి ప్రసాదు, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, కె.వి.రెడ్డి, నెహ్రూ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రౌతు గూడెం రామకృష్ణ, బాలు, ఆధ్వర్యంలో సుమన్ 50 మంది సభకు తరలి వెళ్లారు.

# వేలేరుపాడు లోరాష్ట్ర మన్యం బంద్ విజయవంతం

ప్రజాభూమి, వేలేరుపాడు



ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని, షెడ్యూల్ ఏరియా ఆదివాసి ప్రాంతంలో 100% రిజర్వేషన్ నియామక చట్టం చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని చేపట్టిన బంద్ మండలం లో ప్రశాంతంగా జరిగింది. ముందుగా వేలేరుపాడు నుండి భూదేవిపేట వరకు బైక్ ర్యాలీ జరిగింది. అనంతరం అంబేద్కర్ సెంటర్లో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్ముల రమేష్, ఏ ఎస్ పి మండల అధ్యక్షులు ఊకె ముత్యాలరావు లు మాట్లాడుతూ, ఏప్రిల్ 20 చంద్రబాబు నాయుడు పుట్టినరోజు మెగా డీఎస్సీ ప్రకటించి ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేసారని, ఇది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆదివాసి ప్రాంతాల్లో తిరిగిన సమయాల్లో అరకు సభలో జీవో నెంబర్ 3 కి ప్రత్యామ్నాయంగా ఏజెన్సీ 100% ఉద్యోగ నియామక చట్టం తెస్తానని ప్రకటించి మోసం చేశారని మండిపడ్డారు. ఐదో షెడ్యూల్ ఏరియా 100% రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఇవ్వకపోవడం అంటే ఆదివాసి నిరుద్యోగులను అన్యాయం చేయడమే అన్నారు. 94%నివాసం ఉంటున్న ఎస్టీలకు కేవలం ఆరు శాతం,6% నివాసం ఉంటున్న గిరిజనేతరులకు 94% పోస్టులు కేటాయించడం అంటే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పున పరిశీలన చేయాలని, ఏజెన్సీ ఏరియాలో ఆదివాసులకు 100% ఉద్యోగ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సత్వరమే ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే ఆదివాసులందరినీ ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుస్తామని హెచ్చరించారు. బందుకు సహకరించిన వేలేరుపాడు మండల వ్యాపారస్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కారం వెంకట్రావు, కరటం ప్రకాష్ ,గిరిజన సమైక్య జిల్లా నాయకులు పిట్టా వీరయ్య, బంధం అర్జున్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు సొడే సీతారామయ్య, నాగేంద్ర బాబు,నాగు, పండు, కంగాల గంగరాజు, మధు, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భవితకు కిశోరి వికాసం..యుక్త వయస్సు బాలికల కొరకు వేసవి శిక్షణా కార్యక్రమం..

## - కిశోరి వికాసంపై పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



యుక్తవయస్సులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. కౌమార బాలికల సాధికారిత లక్ష్యంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరీ వికాశంపై గోడపత్రికను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈనెల 2వ తేదీ నుంచి జూన్ 10 వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను యుక్తవయస్సు బాలికలకు అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిశోరీ బాలికల సాధికారత కొరకు ఆరు అంశాలను చర్చిస్తూ ముందుకు సాగే విధంగా పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా యుక్తవయస్సు బాలికలకు విద్య ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతుపరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శనం, రక్షణ అంశాలు, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, పోక్సో చట్టం వంటి అంశాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలల సంరక్షణ కు అవసరం అయిన టోల్ ఫ్రీ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం, నిర్ణయాధికారం, లింగ వివక్ష, పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడీ,సచివాలయ కేంద్ర పరిధిలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాలను ఈసాధన పోర్టల్ లో అప్లోడ్ చేయాలి, ఈ వేసవి కార్యక్రమం మొత్తం విజ్ఞానవంతంగా,ఆనందోత్సాహంగా ఉండా లని దీనిలో ప్రతీ కిశోర బాలిక పాల్గొనేలా చూడాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినారు.

కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి పి. శారద,జిల్లా బాలల సంరక్షణా అధికారి డాక్టర్ సి హెచ్. సూర్య చక్రవేణి, డిపిహెచ్ఎన్ఓ జ్యోతి, పిడి ఆఫిస్ ఈవో వి. మల్లిక, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ రాజు, డి సి పి యు సిబ్బంది జాహ్నవి, సునీత, మాధవి, రాజ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాపరిషత్ యాజమాన్యంలో వివిధ కేడర్లకు పదోన్నతులు...

## పదోన్నతి ఉత్తర్వులు అందజేసిన జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పరిధిలో అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ లో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అందజేశారు. ముగ్గురు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు యంపిడివోలుగా, సీనియర్ అసిస్టెంట్లుకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా ప్రమోషన్ కల్పించారు. ఇప్పటి వరకు జడ్పీ ఛైర్పర్సన్ గా బాధ్యతలు తీసుకొన్నప్పటి నుండీ నేటి వరకు 24 మంది అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జడ్పి ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ పదోన్నతి పొందిన అభ్యర్థులను హృదయపూర్వకంగా అభినందించి, ప్రజలకు అత్యంత నిబద్ధతతో, ధర్మబద్ధతతో సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తన బాధ్యతను గౌరవంగా చేపట్టడం ద్వారా ప్రజా సంక్షేమాన్ని పెంపొందించగలిగే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల్లో వారు తమ విశేషమైన పాత్రను పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన అధికారులు తమ కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ, ప్రజలకు ఉత్తమ సేవలను అందించేందుకు అన్ని విధాలుగా శ్రద్ధ వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధికారులు , పదోన్నతులు పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి తరలి వెళ్ళిన బిజెపి నాయకులు

ప్రజా భూమి జీలుగుమిల్లి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి సభ కు కామవరపుకోట మండలం నుండి కూటమి నాయుకుల ఆధ్వర్యంలో బీజేపీ కామవరపుకోట మండల అధ్యక్షులు ఎస్ ఆర్ ఆర్ ఎల్ ఎస్ ఎన్ రాజు మరియు చింతలపూడి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామక్రిష్ణ బస్సు లను జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కామవరపుకోట మండల బీజేపీ టీడీపీ జనసేన నాయకులు మండల బీజేపీ యువ మోర్చా ప్రెసిడెంట్ నందూరి భాను, మండల బిజెపి కిసాన్ మోర్చా ప్రెసిడెంట్ ఘంటా సురేష్ , బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జెరిపోతుల లక్ష్మీపతి మరియు మండల బిజెపి ఉపాధ్యక్షులు చేకుర్తి సుబ్రమణ్యం , బిజెపి నాయకులు భారతాల వరప్రసాద్ మరియు తదితరులు తరలి వెళ్లారు.

# “కోట “మండల పరిషత్ అభివృద్ధి అధికారిని గాసుజాత బాధ్యతలు

ప్రజా భూమి, కామవరపుకోట



కామవరపుకోట మండల పరిషత్ అభివృద్ధి అధికారినిగా వై సుజాత బాధ్యతలు స్వీకరించారు. ఆఫీసు సిబ్బంది స్వాగతం పలికారు. ఇప్పటివరకు దెందులూరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్గా పని చేస్తూ పదోన్న కామవరపుకోట ఎంపీడీవో గా బదిలీ అయ్యారు. ఇప్పటివరకు ఇన్చార్జిగా పనిచేసిన సరళ కుమారి నుండి బాధ్యతలు స్వీకరించారు.

# సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని, ఏజెన్సీలో నూరు శాతం ఉద్యోగాలు గిరిజనులతో భర్తీ చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేకపల్లి జంక్షన్ వద్ద ఆదివాసి గిరిజన సంఘం, ఆదివాసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన రాష్ట్ర ఏజెన్సీ బంద్ విజయవంతం అయ్యింది. బంద్ నేపథ్యంలో దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రభుత్వ కార్యాలయాలు సైతం మూతపడ్డాయి. వాహనాలు తిరగకుండా గిరిజనులు రేఖపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తా రోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ బిగ్గరగా నినదించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ, ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం.రాజులు ,సి. పి.యం మండల కార్యదర్శి పులి. సంతోష్ కుమార్, ఎంపీపీ కారం.లక్ష్మి, సర్పంచ్ పూణెం.సరోజిని, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, కారం సుందరయ్య, సోయం చిన్నబాబు, తుర్రం బాబురావు, చిక్కాల రామారావు, పిసా కమిటీ సభ్యులు సారా పాండు, వేటగాని సూరి,వేటగాని మల్లయ్య, చిక్కాల పద్మారావు, పండ వెంకటేశ్వర్లు, కుంజా కన్నయ్య, సోడి మల్లయ్య,నాని, మొట్టు%శీ% గంగరాజు , పూనం కిరణ్ కుమార్, ఆత్మకూరి కాంతారావు, గొంది దారయ్య, తోడం అనిల్, కిషోర్, దారమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## “మే”డే కార్యక్రమాలకు ముఖ్యాతిదిగా పాల్గొన్న జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో భవననిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో భారీ కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా మేడే కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ను భవననిర్మాణ కార్మిక సంఘం ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది.భవననిర్మాణ కార్మిక సంఘం ఆహ్వానం మేరకు జ్యోతుల శ్రీనివాసు దుర్గాడ గ్రామంలో గల ఆటో స్టాండ్ వద్ద జరిగిన మేడే ఉత్సవాల కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాసు పాల్గొని ముందు భవననిర్మాణ కార్మికుల సంఘం వారు ఏర్పాటు చేసిన మేడే జెండాను ఆవిష్కరించారు అనంతరం జరిగిన మేడే సభలో జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ మేడే ను అంతర్జాతీయ కార్మిక దినోత్సవం చెప్పుకొవచ్చని,మే డే ముఖ్య ఉద్దేశం కార్మికులు కొసం కార్మికుల వారి హక్కుల కోసం పోరాటంలో సాధించిన విజయాలను గుర్తుచేసుకునే రోజుని,ఇది ప్రతి సంవత్సరం మే 1న జరుపుకుంటారని,ఈ రోజును కార్మికుల హక్కులు, మెరుగైన పని పరిస్థితులు, తక్కువ పని గంటల కోసం పోరాటంలో పాల్గొన్న వారిని గుర్తుచేసుకుంటారని మన దుర్గాడ గ్రామంలో జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో భవననిర్మాణ కార్మికులు సంఘంగా ఏర్పడి ప్రతినెల విధిగా సమావేశాలు జరుపుకుంటూ అందరూ కలిసికట్టుగా ఉండడం నాకు ఎంతో గర్వకారణం ఉందని. అదేవిధంగా ముందు సంవత్సరం ఇదే మే డే నాడు పంచాయతీ వారు స్థలం కేటాయిస్తే నేను షెడ్డు నిర్మిస్తానని చెప్పాను.ఇప్పటికి స్థలం భవననిర్మాణ కార్మికులు తెచ్చుకొలేదని ఇప్పటికైయిన దుర్గాడ గ్రామ పంచాయతీ నుండి స్థలం కేటాయిస్తే నేను భవననిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా ఒక షెడ్ నిర్మిస్తానని మేడే సందర్భంగా మీ అందరికి హామీ ఇస్తున్నానని...నాకు ఈ అవకాశం ఇచ్చిన దుర్గాడ గ్రామ భవననిర్మాణ కార్మికుల అందిరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేయుచున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్రా సీతరాం,దుర్గాడ భవన నిర్మాణ కార్మికుల సంఘం ప్రెసిడెంట్ ఆకుల అర్జున్,గట్టెం వీరబాబు,సఖినాల ప్రసన్న,గొల్లపల్లి అయ్యన్న,గుండ్రా త్రిమూర్తులు,గుళ్ళ ఏసు,వెలుగుల రాంబాబు,తీడ గంగ,సోర్నంపూడి వీరబాబు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడి పర్యటన సందర్బంగా రహదారి మళ్లింపు అన్నవరం ఎస్ ఐ

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం




భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి రాక సందర్భంగ కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి శ్రీహరి రాజు ప్రత్తిపాడు ఇన్చార్జి సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ సూచనలతో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాటిలో భాగంగా కత్తిపూడి వద్ద వైజాగ్ వైపు నుంచి చెన్నై వైపుకు వెళ్లే భారీ మధ్యతరహా గూడ్స్ వాహనాలను కాకినాడ మీదగా ఒంగోలు చెన్నై వైపుకి డైవర్షన్ చేయటం జరుగుతుంది. ఈ ఆంక్షలు శుక్రవారం రాత్రి 8 గంటల వరకు కొనసాగుతాయని అన్నవరం ఎస్ ఐ ఈ సందర్బంగా తెలిపారు.

## వన దుర్గదేవి ని దర్శించుకున్న జనసేన నాయకుడు తుమ్మల రమేష్

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి లో కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్లే రహదారి పక్కన వెలసిన వనదుర్గాదేవి ఆలయాన్ని దర్శించుకున్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా ఆలయ కమిటీ రమేష్ గారికి సాధార స్వాగతం పలికి దర్శనం చేయించారు అనంతరం వేద పండితులు తీర్థ ప్రసాదాలను రమేష్ గారికి అందించడం జరిగింది.అనంతరం గున్నూరు సందీప్ తన పెళ్లి మొక్కు తీర్చుకుని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గంధం ప్రభాకర్, పెంటకోట శ్రీరాములు, గణేశుల నాగబాబు, కాకలేటి కోటేశ్వరరావు,చిక్కాల కల్కి భగవాన్, కాయల మణికంఠ, గుంటముక్కల చిన్న, కొలమూరి బుజ్జి, పొన్నగంటి వీరబాబు, పాలెం బాబీ ఇతరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడి సభకి ఏలేశ్వరం నుంచి తరలి వెళ్లిన ఎన్ డి ఏ శ్రేణులు







ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా సూచన మేరకు ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో నుండి బస్సులలో బయలుదేరి వెళ్ళిన ఎన్ డి ఏ కూటమి శ్రేణులు జెండా ఊపి బస్సులను పంపిన ఎన్ డి ఏ కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ , టౌన్ టిడిపి అధ్యక్షులు మూది నారాయణస్వామి, సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పునః ప్రారంభ కార్యక్రమానికి తరలి వెళ్లిన జనసైనికులు

ప్రజా భూమి జగ్గంపేట




అమరావతి పునః ప్రారంభం కార్యక్రమం ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు అమరావతి లో జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ గారు,సీఎం చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిలుగా పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట నుండి జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

## ప్రధాని సభకు రౌతులపూడి నుండి బయలుదేరి వెళ్లిన కూటమి శ్రేణులు

ప్రజా భూమి రౌతులపూడి



రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా సూచన మేరకు రౌతులపూడి నుండి శుక్రవారం బస్సులలో బయలుదేరి వెళ్ళిన కూటమి శ్రేణులు జెండా ఊపి బస్సులను పంపిన ఎన్ డి ఏ కూటమి నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ , జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుపైలా సాంబశివరావు,ఎంపీపీ గంటిమల్ల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ ఇటంశెట్టి సూర్య భాస్కరరావు , రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పసగడుగుల వెంకట రమణ మరియు అధికారులు పాల్గొన్నారు.

## తాత్త్విక బాల వికాస్ వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం- భారతీయ సంస్కృతిలో గురువుకి ప్రత్యేక స్థానం

### - ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ షా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం






కాకినాడ జిల్లాపిఠాపురం పట్నం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న కొత్త ఆశ్రమలు. మనలో ఉన్న ఆనందాన్ని అన్వేషణ కొరకు ఇంద్రియాల ద్వారా తెలుసుకోవాలని అని కృష్ణానంద అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్విక బాల వికాస్ వేసవి శిక్షణా శిబిరాన్ని ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ షా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉన్నతమైన భారతీయ సంస్కృతిలో గురువుకి ప్రత్యేక స్థానం ఉందని, తల్లి మొదటి గురువు, విద్య నేర్పే ఆచార్యుడు రెండవ గురువు కావున వారిని గౌరవించాలీ అని హుస్సేన్ షా అన్నారు. తాత్విక బాల వికాస్ ప్రధాన కన్వీనర్ ఎ.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ మే నెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు వివిధ రంగాల్లో నిష్ణాతులైన పండితులు ఈ 8 రోజులు పిల్లలకు శిక్షణ ఇస్తారని, క్రమశిక్షణతో వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొని మీ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ అద్వైత ఆశ్రమం వేదాంత ఆచార్య స్వామి శ్రీ కృష్ణానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శ్రీ కృష్ణానంద మాట్లాడుతూ మీరందరూ అనంతమైన విద్యానిధికి వారసులన్నారు. పుట్టినది మొదలు చనిపోయే వరకూ నేర్చుకొనేవాడే యదార్థమైన నిత్య విద్యార్థి అని అన్నారు. శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా స్వామి అంతర్జాలం ద్వారా అనుగ్రహ భాషణ, సుభాశీస్సులు ప్రసాదించారు. ఆహ్లాదకరమైన, దివ్య శక్తి గల మన నూతన ఆశ్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఎ.వి.వి.సత్యనారాయణ సారథ్యంలో పిల్లలు చదువులో రాణించుటయే కాక, నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో యోగ భారత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జ్యోతుల నాగేశ్వరరావు యోగా విశిష్టత, అష్టాంగ యోగం ప్రాముఖ్యత, ధ్యానం ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ కె.వి.ఎస్.ఎస్.ప్రసాద్, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, సెంట్రల్ కమిటీ సభ్యుడు ఎస్టీవీ ప్రసాద వర్మ వేదికపై ఆశీనులై ప్రసంగించారు. గీతావధాని యర్రంశెట్టి ఉమా మహేశ్వర రావు సమన్వయకర్తగా వ్యవహరించి, వందన సమర్పణ చేశారు.

## నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని చిల్లర గాళ్ళ చేస్తున్న ఆరోపణల లో నిజం లేదు....

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా ప్రతినిధి ప్రతిపాడు



ఈ పది నెలల కాలంలో ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధిని చూసి, ఓర్వలేని కొంతమంది చిల్లరగాళ్లు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదు.అని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వ లేకనే ఈ ఆరోపణలు చేస్తున్నారని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు. వారు చేస్తున్న ఆరోపణలు తమ స్థాయికి మించి ప్రయోజనాలు ఆశించి, బంగపడి చేస్తున్న పసలేని పనులే తప్ప, ఇంకేమీ కావు ఆమె వివరించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రజల గుండెల్లో దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా కుటుంబంపై ఉన్న అభిమానాన్ని ఎవరు, ఎప్పటికీ చెరిపి వేయలేరన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఏ రాజకీయ నాయకుడుకి లేనంత ప్రజాదరణ రాజా కుందని ఆయన ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ, నేనున్నానంటూ ధైర్యం చెబుతూ, వారికి ఆర్థికంగా అండగా నిలబడే రాజకీయ నాయకుడు దివంగత నేత వరుపుల రాజా తప్ప, ఇంకా ఎవరినైనా ఉన్నారేమో చెప్పగలరా అని ఆ ప్రయత్నంలో సత్య ప్రభ ఆరోపించారు. ఆ సంగతి బాగా తెలిసిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాజా మరణించిన ఆసీటును ఆయన భార్య అయిన తనకి కేటాయించి రాజా సేవలకు సముచితమైన గౌరవము ఇచ్చిన సంగతి మరచిపోతే ఎలా అని ఆమె తెలిపారు. రాజా ఆశయాలను కొనసాగిస్తూ నియోజకవర్గ ప్రజలను పక్షపాతం లేకుండా చూడడమే కాకుండా, అవినీతికి తావు లేకుండా అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేని కొందరు చేస్తున్న ఆరోపణల్లో ఎంత మాత్రము వాస్తవం కాదన్నది నాయకులు ప్రజలు అధికారులు ఈ విషయాన్ని గ్రహించాలని ఆ ప్రకటనలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా విజ్ఞప్తి చేశారు.

## గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే సత్య ప్రభ పని చేస్తున్నారు.. ఎంపీపీ గొల్లపల్లి

### పెద్దనాపల్లిలో పలు ఇంటర్నల్ సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.



ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో ఇంటర్నల్ సీసీ రోడ్లకు స్థానిక ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి శుక్రవారం (బుజ్జి )శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 15 లక్షల రూపాయల నిధులను రోడ్లు నిర్మాణానికి మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే సత్యప్రభ పనిచేస్తున్నారని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే జేయంగా కోటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుందని, అలాగే బాధితులకు నేనున్నాను అనీ వారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్ అన్నారు. మండలంలోని వడ్డీ గూడెం పంచాయతీ విఆర్ పురం గ్రామానికి చెందిన డయాలసిస్ పేషెంట్ అయినా కత్తుల మూర్తి కి శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 10 వేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో బొర్రా నరసింహారావు, సిద్దు, అది, శేఖర్, సూరి, వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ప్రజా జీవన ప్రమాణాలకు ఎంతో మేలు కరం

### ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సును ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల రైతులకు అదే విధంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రస్తుతం మనం తినే ఆహారం లో విష పదార్థాలు ఎన్నో ఉండడం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నామని ముఖ్యంగా క్యాన్సరు టీ బి బిపి షుగర్ వంటి దీర్ఘకాలిక రోగాలు కూడా ప్రస్తుతం రసాయనిక ఎరువులతో రసాయనక మందులతో కూడిన వరి తదితర పంటలలో వాడిన ఫెర్టిలైజర్స్ కారణంగా వ్యాధులు ప్రబలుతున్నాయన్నారువీటి భారి నుండి మనం పడకుండా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయాన్ని సేద్యం చేస్తే రైతులకు ఇటు ప్రజలకు ఎంతో మేలు కరంగా ఉంటుందని ఆయన ఈ అవగాహన సదస్సులో రైతులకు ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు యాళ్ల జగదీష్ వ ా ట్లా డ ు తూ ా భగవంతుడు మనకు ప్రసాదించిన వరాల్లో ప్రకృతి వ్యవసాయం ప్రధానమైందన్నారు మన పూర్వీకులు ఎటువంటి రసాయనిగా పదార్థాలు రసాయనకి ఎరువులు వాడకుండా సేద్యం చేసేవారని ఇప్పుడు పండే పంటలన్నీ కూడా పురుగుల మందులు రసాయనకి ఎరువులు వాడడం కారణంగా దీర్ఘ రోగాల బారిన పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సేంద్రియ ఎరువులతో పాటు పకృతి వ్యవసాయం చేస్తే రైతుకు గిట్టుబాటు ధరతో పాటు దిగుబడులు కూడా ఎక్కువ వస్తాయని జగదీష్ రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన కూటమికి చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొని ఈ అవగాహన సదస్సును విజయవంతం చేశారు.

## సిహెచ్ఓ (ఎం ఎల్ హెచ్ పి )ల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



నేషనల్ హెల్త్ మిషన్లో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న సిహెచ్ఓ (ఎంఎల్హెచ్పి) సమ్మెకు సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు దువ్వ శేషాబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలియజేసారు.

కలక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరానికి విచ్చేసి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి సంఘాల ప్రతినిధులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్హెచ్ఎం లోని క్యాడర్లకు ఎంటిఎస్ అమలు చెయ్యకుండా వివక్ష చూపుతున్నదని, 2022 వరకు రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని కాంట్రాక్ట్ ఉద్యోగులతో సమానంగా ఎన్హెచ్ఎంలోని అన్ని క్యాడర్లకు ఎంటిఎస్ ఇచ్చేవారని, గత 15 ఏళ్ళుగా అమల్కెన ఈ విధానానికి గత ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. దీని వలన ఎన్హెచ్ఎం లోని అన్ని క్యాడర్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం హ్యూమన్ రిసోర్స్ పాలసీ అమలు చెయ్యాలని, ఎంఎల్హెచ్పిలు వేతన పెంపు, హెచ్ఆర్ పాలసీ, ఇన్సెంటీవ్ బకాయిల చెల్లింపు తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలనే వారి సమ్మె అనివార్యమైంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎంఎల్హెచ్పి ల సంఘాల ప్రతినిధులందరితో చర్చించి సమస్యలను వెంటనే పరిష్కరించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జేఎన్టీయూ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.వి సౌజన్యకు డాక్టరేట్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని జెఎన్టీయూ కళాశాల లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీ రింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తు న్న బి.వి సౌజన్య డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యూనివర్సిటీ ఇండోర్ లో గురువారం డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈసంద ర్భంగా బి.ఎ సౌజన్య మాట్లాడుతూ కమ్యూ నికేషన్స్,ఇమేజ్ ప్రాసెసింగ్ ని ఉపయోగించి ఒక అల్గారిథమ్, విభిన్న సాంకేతికత యొక్క విశ్లేషణకుగాను పిహెచ్ డి పట్టా ఇవ్వడం జరిగిందని తెలిపారు.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. విష్ణు వర్ధన్, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శేషమహేశ్వరమ్మ, హెచ్ ఓ డి డాక్టర్ షేక్ తాజ్ మహబూబ్ ,చంద్రమోహన్ రెడ్డి,తోటి అధ్యాపకుల బృందం, యు సి ఐ ల్ వాసు దేవ రెడ్డి సతీమణి సౌజన్య కి డాక్టరేట్ వచ్చిన సందర్భముగా సాయి యూని వర్సల్ మైనింగ్ సర్వీసెస్ సీఈవో ప్రభాకర్ రెడ్డి, యు సి ఐ ల్ మోహన్ రెడ్డి,జయసింహ, ప్రసాద్ రెడ్డి,నాగేంద్ర, టీచర్ గంగిరెడ్డి,ఆమె తండ్రి కరెంట్ జయరామి రెడ్డిలు ఆమెకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

## సూదినేని వారి కల్యాణ వేడుకల్లో జిల్లా ఉపాధ్యక్షుడు

తొండూరు ప్రజా భూమి:



తొండూరు మండలం, మదూరు గ్రామానికి చెందిన సూదినేని రఘునాథ జేష్ఠ పుత్రిక గీతిక, ఆనంద్‌ల కళ్యాణం శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానము, మదూరు గ్రామంలొ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకలకు వైఎస్ఆర్సిపి కడప జిల్లా ఉపాధ్యక్షులు డి వి శశికాంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో కలకాలం చూడముచ్చటైన జంటగా ఉండాలని అక్షింతలు చల్లి దీవించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రఘునాథరెడ్డి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి అంచనాల కమిటీ సభ్యునిగా నియమిస్తూ పార్లమెంటు స్పీకర్ ఓం బిర్లా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కడప జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు డి. శశికాంత్ రెడ్డి శుక్రవారం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నివాసానికి వెళ్లి దుశ్శాలవాతో సత్కరించి పుష్పగుచ్చం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి 30 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారన్నా రు. వారిలో ఎంపీ అవినాష్ రెడ్డికి చోటుదక్కడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే వ్యయాలను పరిశీలించడానికి కమిటీ సభ్యులుగా వైఎస్ అవినాష్ రెడ్డిని ఎన్నుకోవడం గర్వకారణం అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## మొమ్మెల.ముని బాబు కి డాక్టరేట్

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం కామసముద్రం గ్రామానికి చెందిన మొమ్మెల నాగ మ్మ, చిన్న మునెయ్య ల కుమారుడు మునిబాబు ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటి లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న మొమ్మెల ముని బాబు జె.ఎన్. టి.యు. అనంతపూర్ లో వీడియో ట్రాన్స్మిషన్ స్కీమ్స్ టు ఇంప్రూవ్ క్వాలిటీ ఆఫ్ సర్వీస్ ఇన్ వైర్ లెస్ నెట్ వర్క్ నందు సాధించిన డాక్టరేట్ పట్టా ను అనంతపురం జె ఎన్ టి యు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చెన్నారెడ్డి చేతులమీదుగా శుక్రవారం డాక్టరేట్ పట్టాను మునిబాబు కి అందజేశారు. జె.ఎన్.టి. యు అనంతపూర్ యూనివర్సిటీ నందు కంప్యూట ర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో పని చేస్తున్న ప్రొఫెసర్ పాకనాటి చెన్నారెడ్డి, కర్నూలు జి. పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో ప్రొఫెసర్ గా పని చేస్తున్న రాచపూడి ప్రవీణ్ శ్యామ్ సంయుక్త ఆధ్వర్యం లో పి.హెచ్.డి పూర్తి చేశారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటి లోని డైరెక్టర్, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు మొమ్మెల ముని బాబు కి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి ఎస్ బి ఐ లైఫ్ ఆసరా

### ఎస్ బి ఐ సేవలను సద్వినియోగం చేసుకోండి


ప్రజాభూమి, పులివెందుల



ఎస్ బి ఐ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ బి ఐ డివిజనల్ మేనేజర్ సుధీర్ మౌర్య అన్నారు .కడప పట్టణానికి చెందిన గడ్డమ్ వెంకటయ్య కి పులివెందులకు చెందిన ఎస్ బి ఐ లైఫ్ మిత్ర చెందిన వి.శ్రావన్ కుమార్ రెడ్డి మన ఎస్ బి ఐ లైఫ్ లొ పాలసీ ఇచ్చారు. ఇచ్చిన ఏడు రోజులకే గడ్డమ్ వెంకటయ్య ఇటీవలే గుండె పోటుతో మరణించారు. ఆయన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ ఏపి-6 ఏరియా లొ 2 లక్షల ప్రీమియంతో స్మార్ట్ ప్లాటినా ప్లస్ పాలసీ తీసుకోవడంతో బాధిత కుటుంబ సభ్యులకు 22 లక్షల భీమా చెక్ ను డివిజనల్ మేనేజర్ సుధీర్ మౌర్య,డెవలప్మెంట్ మేనేజర్ సయద్ రసూల్ , ఎస్ బి ఐ లైఫ్ మిత్ర వి.శ్రావన్ కుమార్ రెడ్డి అందజేసారు. ఈ సందర్భంగా డెవలప్మెంట్మేనేజర్ సయద్ రసూల్ మాట్లాడుతూ ఈ పాలసీ ప్రయోజ నాల గురించి ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని ఈ సందర్భంగా కోరారు.బాధిత కుటుంబ సభ్యులు ఎస్ బి ఐ లైఫ్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

## పారిశుధ్యం, తాగునీటి పై ప్రత్యేక దృష్టి - పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో పారిశుధ్యం పైన, తాగునీటి సమస్య పైన ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వేంపల్లి పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి (ఈఓ) రామ సుబ్బారెడ్డి ని కూటమి నాయకులు,వైసీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గత 5 నెలలుగా పంచాయతీ సిబ్బంది కి జీతాలు చెల్లించడం లేదని పంచాయతీ సిబ్బంది ఈఓ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఈవో వెంటనే సిబ్బంది కి జీతాలు చెల్లించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. అనంతరం ఈఓ రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వేంపల్లి పట్టణంలోని పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. చెడిపోయిన తాగునీటి బోర్లను తయారు చేయిస్తామని చెప్పారు. ప్రజలు కూడా తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నూతన ఈవో రామ సుబ్బారెడ్డి ని శుక్రవారం శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పట్టణంలోని పారిశుధ్యం, తాగునీరు పై ఈఓ తో చర్చించారు. ఈఓ ను కలిసిన వారిలో సింగారెడ్డి జయశంకర్ రెడ్డి, అఖిల భారత నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు చంద్రాయుడు, లక్ష్మణ్, రామ్మోహన్, కృష్ణ, ఉత్తయ్య కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

## మదర్ థెరెసా ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధమ్మ.

ప్రజాభూమి పోరుమామిళ్ల:



మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఏర్పాటుచేసిన బ్రయాన్స్ వృద్ధాశ్రమాన్ని బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి తన 56వ జన్మదినోత్సవాన్ని అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 56వ జన్మదినాన్ని పునస్కరించుకొని తమ చివరి అంతిమ దశను సంతోషంగా ఆహ్లాదకరంగా ఉండేలాగున కొంతమంది వృద్ధులకు ఆశ్రయం కల్పించి వారికి చివరి మజిలీలో వారిని బాగా చూసుకునే దానికి బ్రయాన్స్ వృద్ధాశ్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా తమకు సహకరిస్తున్నటువంటి దాతలను అమ్మ శ్రేయోభిలాషులను గుర్తు చేసుకుంటున్నట్లు వారికి అష్టైశ్వర్యాలు కలగజేయాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ తమ కుటుంబం రాజకీయం లోకి రాకముందు నుంచి మదర్ థెరెసా ఫౌండేషన్ తో అవినావా సంబంధం ఉందని వీరి సేవలు నేను ప్రత్యక్షంగా చూస్తున్నానని వైద్య సేవలు అనాధ సేవలు వంటి ఎన్నో సమాజసేవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా వారికి వారి సహకరిస్తున్న దాతలు అందరికీ దేవుడు చేదోడు వాదోడుగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మదర్ థెరెసా ఫౌండేషన్ నిర్వాహకులు చిత్తా ఆరోగ్య రాణి, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, చిత్తా అమితారెడ్డి, చిత్తా ప్రజ్వలారెడ్డి లను అభినందిస్తూ వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా అత్యంత ప్రేమ ఆప్యాయతలతో ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తారు అన్న నమ్మకం తమకు ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచులు రఘునాథరెడ్డి కల్లూరి రమణారెడ్డి, ఆదిపోయిన మాల కొండయ్య, హ్యూమన్ రైట్స్ గంగన్న, చాపాటి నారాయణరెడ్డి, పాలకొలను రామ సుబ్బారెడ్డి, చాపాటి సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి అపాయింట్మెంట్ చంద్రబాబు తీసుకొని పాలన ఎలా చేయాలో నేర్చుకోవాలి: వైకాపా నాయకులు

## ఇచ్చిన హామీలు అమలు చేయలేని చంద్రబాబు

ప్రజాభూమి, పులివెందుల



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ సభ్యు లు అవినాష్ రెడ్డి గత నెలలో అకాల వర్షానికి ఈదురు గాలులకు దెబ్బతిన్న 670 మంది అరటి రైతుల కోసం ప్రకటించిన నష్టపరిహారానికి టీడీపీ నాయకులకు మతి భ్రమించి విషం చిమ్ముతున్నారు అని వైకాపా నాయకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేంద్రారెడ్డి, శివారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సర్పంచ్ బాబా లు అన్నారు. శుక్రవారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరు ల సమావేశంలో మాట్లాడుతూమతి భ్రమించి, దిక్కుతోచని బిటెక్ రవి ఏదో లిక్కర్ స్కామ్ మూడు వేల కోట్లు నాలుగు వేల కోట్లు అని కల్లబొ ల్లి మాటలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి అబ్బ రాజారెడ్డి కాలం నుంచే ఇన్ కం టాక్స్ కడుతున్నారు అని వారన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి రెండు పర్యాయాలు, జగన్ మోహన్ రెడ్డి అయిదు సంవత్సరాలు ముఖ్యమంత్రి ని పట్టుకొని బిటెక్ రవి నోటికొచ్చినట్లు అడ్డదిడ్డంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.అక్రమ మైనింగ్, రేషన్ మాఫియా , ఇసుక మాఫియా, ఇలా అన్నిరకాల దోపిడీ లు చేసే నువ్వు ఎంత మేర సంపాదించావో చెప్పాలని వారు ప్రశ్నించారు.నిజంగా ప్రభుత్వం అరటి రైతుల పై చిత్తశుద్ధి ఉంటే ఇంతవరకు ఎన్ని ఎకరాల లో నష్టం వాటిల్లింది అనే అంచనాలు కూడా అధికారుల నుంచి తీసుకున్న పాపాన పోలేదు అన్నారు.రైతుల పట్ల ఇంత నిర్లక్ష వైఖరి గమనించి అధికారం లో లేకపోయినా రైతులకు తక్షణ సాయం అందించిన జగన్ మోహన్ రెడ్డి ని అవినాష్ రెడ్డి ని చూసి స్థానిక టీడీపీ నాయకులు , చంద్రబాబు సిగ్గుపడాలి అన్నారు. రైతుల కోసం దాదాపు 20 కోట్ల తో కట్టించిన కోల్డ్ స్టోరేజ్ ప్రారంభించి కూడా దాదాపు 18 నెలలు దాటుతున్న దాన్ని రైతులకు అందుబాటులో తీసుకురావడానికి ఏ మాత్రం కృషి చేయకుండా 18 నెలలు గడుస్తున్నా ఇంకా కాంట్రాక్టర్ ను నియమించడానికి టెండర్ లు పిలిచినా మీ కమీషన్ లకు భయపడి ఏ కాంట్రాక్టర్ కూడా ముందుకు రాలేదు అని చెప్పడాన్ని బట్టి చూస్తే ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధి తో ఉందో రైతులు గమనించాలి అని పేర్కొన్నారు. పులివెం దుల ప్రజల కు త్రాగు నీరు అందించాలనే సంకల్పం తో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జలజీవన్ మిషన్ క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కలయిక లో 500 కోట్లతో 2021 వ సంవత్సరం లో ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్ దాదాపు పనులు పూర్తి చేసుకొని ఇంకో కొద్ది శాతం పనులు పూర్తి అయితే ఈ ప్రాజెక్ట్ ప్రజలకు అందుబాటులోకి వస్తే ఎక్కడ వైఎస్ కుటుంబానికి మంచి పేరు వస్తుందో అని జగన్ మోహన్ రెడ్డి హయాం లో జరిగిన పనులకు కేంద్రం నుంచి విడుదల అయిన బిల్లులు కూడా మెగా కంపెనీ కి ఇవ్వకుండా ఆపివేయడం జరిగింది అని పేర్కొన్నా రు.చివరకు ఈ నిధులు రద్దు అవుతాయి అని కేంద్రం చెప్పితే అప్పుడు గత్యంతరం లేక రాత్రి కి రాత్రి ఆ కంపెనీ కి బిల్లులు చెల్లించి ఇప్పటికి మిగిలిన పనులు పూర్తి చేయడానికి అనేక ఆటంకాలు సృష్టిస్తూ కాలయాపన చేస్తున్న మాట వాస్తవం కాదా అన్నారు.అరటి పంటకు నిజంగా ఇన్సూరెన్స్ వలన రైతులకు ఎలాంటి లాభం ఉండదు అని అసలు బిటెక్ రవి అరటి ఇన్సూరె న్సు నిబంధనలు ఒకసారి చదివి అర్థం చేసుకొని , పంట దెబ్బతిన్న రైతన్న కు భరోసాగా నిలవాల్సింది పోయి ఇంతే వేగం తో గాలి వీస్తేనే అరటికి ఇన్సూరె న్సు ఇస్తాము అని చెప్పే కూటమి ప్రభుత్వము ఇచ్చే ఇన్సూరెన్సు వలన ఎలాంటి లాభం ఉండదు అని వారుతెలియచేసారు.లింగాల మండలం పై మా నాయకులకు ఉన్న అభిమానం , ప్రేమ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని పదే పదే లింగాల మండలం కోసం చివరి శ్వాస వరకూ కృషి చేస్తాన ని అవినాశ్ రెడ్డి చెప్తుంటారు అని ఈ మండలం పై వైఎస్ కుటుంబానికి ఉన్న చిత్తశుద్ధి తోనే కరువు మండలంగా ఉన్న ఈ మండలాన్ని సాగునీరు త్రాగునీరు అందించి చిత్రావతి ప్రాజెక్టు 6 టీఎంసీ నుంచి 10 టీఎంసీ కు పెంచి సస్యశ్యామలం చేసి ఇవ్వడం జరిగింది అన్నారు. పదే పదే చంద్రబాబు అపాయింట్ మెంట్ ఇప్పిస్తాం అనే బిటెక్ రవి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న మీ చంద్రబా బు కు కరోనా రెండు ఏళ్ళు వచ్చిన ప్రజలకు ఏమీ కొదువ లేకుండా పాలించిన జగన్ మోహన్ రెడ్డి ని కలిసి పరిపాలన ఎలా పాలించాలో మెళుకువలు నేర్చుకోవడానికి అపాయింట్ మెంట్ ఇప్పిస్తాము మీ బాబు కు చెప్పాలని వారన్నారు. అన్ని రంగాల వారిని మోసం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి కడపజిల్లా టాపర్ జోషికకు ఉపాధ్యాయుల ఘనసన్మానం

### మారుమూల గ్రామాల్లోని మట్టిలోమాణిక్యాలను వెలికితీయాలి

### మండల విద్యాశాఖా అధికారులు

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



మారుమూల గ్రామాలలోని మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని మండల విద్యాశాఖ అధికారులు అన్నారు. ఇటీవల వెలువడిన పదవతరగతి ఫలితాల్లో సింహాద్రిపురం మండలం రావులకొలను జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థిని పల్లేటి జోషిక 595 మార్కులు సాధించి, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్,అదేవిధంగా రాష్ట్రస్థా యిలో మూడవ ర్యాంకు సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని, స్థానిక మార్కెట్ ఆంజనేయ స్వామి గుడివద్ద ఉన్న పులివెందుల వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రీజినల్ కార్యాలయంలో సీకే వెంకటనాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మండల విద్యాశాఖ అధికారు లు, హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు పాల్గొని టెన్త్ టాపర్ జోషికను దుశాల్వాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. అనంతరం పలువురు ఉపాధ్యా యులు ప్రతిభావంతురాలైన విద్యార్థిని ఉన్నతవిద్య కోసం 15 వేల రూపాయలు ఆర్థికసహాయం అందించారు. ఈసంద ర్భంగా జోషిక మాట్లాడుతూ, తాను సుంకేసుల గ్రామానికి చెందిన పల్లేటి హరినాథరెడ్డి, హేమలత దంపతులకు నిరుపేద కుటుంబంలో జన్మించానని, తల్లిదండ్రుల ప్రోత్సాహం, రావులకొలను హైస్కూల్ హెడ్మాస్టర్ అంకన్న నిరంతర పర్యవేక్షణ, పాఠశాల ఉపాధ్యా యుల కృషి, తన కఠోరశ్రమ వలన తాను ఈరోజు 595 మార్కులు సాధించి, టాపర్ గా నిలిచానని, ట్రిపుల్ ఐటీ నూజివీడులో ఇంజనీరింగ్ పూర్తిచేసి, సివిల్స్ రాసి కలెక్టరుగా, జిల్లాఉన్నతాధికారిగా పనిచేసి, ప్రజాసేవ చేయాలననేది తన ఆశయమని, తనవిజయానికి అన్నివిధాలా సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సహచరుల తోడ్పాటును తన జీవితంలో ఎప్పటికీ మరువలే నని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పులివెందుల మండల విద్యాశాఖాధి కారులు చంద్రశేఖర రావు, రామానాయుడు, లింగాల మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాసులురెడ్డి, రామ కృష్ణయ్య, తొండూరు సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సికే వెంకట నాథరెడ్డి, రావులకొలను హైస్కూలు ఉపా ధ్యాయుడు ఈశ్వరరెడ్డి పులివెం దులశాఖ గౌరవాధ్య క్షులు వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, రఘునాథరెడ్డి, పవన్, ఓబుల్ రెడ్డి, జగన్, కరుణాకర్ రెడ్డి, మదార్, ఈశ్వరయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి, వానకు నష్ట పోయిన అరటి పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



గాలి, వానకు నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు. బుధ, గురు వారాలలో వీచిన పెను గాలులకు, వర్షానికి పులివెందుల నియోజకవర్గం లో వేంపల్లి మండలం లో అరటి పంట తీవ్రంగా దెబ్బతిన్నాది. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి రైతులతో, కౌలు రైతులతో మాట్లాడారు. పందులు, ప్రకృతి వైపరీ త్యాలు, ధర లేక పోవడంతో తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు కాంగ్రెస్ నాయకులకు చెప్పారు. ఎకరాకు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని, పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షానికి, పెను గాలికి పూర్తిగా నేలమట్టం అయిందని, ప్రభుత్వం ఆదు కోవాలని తెలిపారు.ప్రభుత్వం ఎకరాకు కనీసం రూ.50 వేలు పెట్టుబడి సాయం అందిం చాలని, అరటి పిలకలను ఉచితంగా సరఫరా చేయాలని తులసి రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రినాథ్, వేమా రాజా, వేమయ్యా, నాగరాజు, రమణ, వినయ్, మహేష్, అశ్వంత్ పాల్గొన్నారు.

## అరటి పంట నష్టం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

### - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

ఆకాల వర్షంతో పాటు ఈదురు గాలులతో నష్ట పోయిన అరటి పంట రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హార్టీకల్చర్ ఎఓ రెడ్డయ్య తో కలిసి ఈదురు గాలులతో నష్టం జరిగిన అరటి తోటలను టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పరిశీలించారు. అలాగే రైతులతో పంట నష్టంపై అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి మాట్లాడుతూ హార్టీకల్చర్ అధికారులు పంట నష్టంకు చెందిన నివేదికలను తయారు చేయాలని కోరారు. అరటి పంట ద్వారా నష్టపోయిన ప్రతి రైతుకు ఆదుకొనేందుకు పులివెందుల టిడిపి ఇంచార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ద్వారా సిఎం దృష్టికి తీసుకొని వెళ్తా మని చెప్పారు. ప్రకృతి కనకరించక పోవడంతో రైతులకు నష్టాలు వస్తున్నట్లు చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేసున్నట్లు చెప్పారు. పండ్ల తోటలకు కూడ ప్రభుత్వం చేయూత ఇస్తున్నది చెప్పారు. అధికారులు కూడ రైతులకు న్యాయం జరిగే విధంగా తోటలు వలన నష్టపోయిన రైతుల పేర్లను నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తెలంగాణ వలి, డక్కా రమేష్, మడక శ్రీనివాసులుతో పాటు రైతులు పాల్గొన్నారు.



# కిషోర్ వికాసం వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటర్లో "కిషోర్ వికాసం" పేరుతో వేసవి సెలవుల ప్రత్యేక శిక్షణ శిబిరంప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ అధికారి రత్న ప్రసాద్,మార్కాపురం మండల విద్యాశాఖ అధికారి శార్వాణి, ఐసిడిఎస్ సిడిపిఓ సుశీల దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్న ప్రసాద్ మాట్లాడుతూ యూనిసెఫ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం మే 2వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 10 నుంచి 18 ఏళ్ల వయస్సు గల బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, సెల్ఫ్ డిఫెన్స్, ఫోక్స్ చట్టం, మరియు చిన్న వయస్సులో వివాహాల వల్ల కలిగే సమస్యలపై అవగాహనకల్పించబడుతుందన్నారు.కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులను కన్వీనర్లుగా నియమించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, శ్రీవిద్య ఇన్స్టిట్యూట్ చైర్మన్ శ్రీధర్, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఆశా కార్యకర్తలు, రిసోర్స్ పర్సన్లు బాలికలు పాల్గొన్నారు.

# అమరావతి రాజధా పునఃప్రారంభ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం



## - బీజేపీ రాష్ట్ర నాయకులుడాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి,మార్కాపురం

మార్కాపురం అమరావతి రాజధాని పునఃప్రారంభ మహోత్సవాన్ని పురస్కరించుకొని ,విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం .నుంచిబీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు,పలు విభాగాలకు చెందిన అధ్యక్షులు మరియుపెద్దలతోకలిసిఅమరావతికి బయలుదేరడం నాకు గర్వకారణంగా ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి శుక్రవారం న ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే చారిత్రాత్మక కార్యక్రమంలో నేను కూడా పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను తెలిపారు..ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు బహుకరించిన పట్టణ బీసీ సెల్ కన్వీనర్ పిన్నిక శివ యాదవ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం లో టిడిపి నాయకులు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక శివ యాదవ్ ఆధ్వర్యంలో 57,58 బ్లాక్ అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలు బహూకరించారు. అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్ రవి కుమారి మాట్లాడుతూ స్కూల్ కు చిన్న చిన్న సమస్యల కొరత ఉండడం తో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక శివ యాదవ్ గారిని సంప్రదించగా తన వంతు కుర్చీలు సహాయం చేయడం జరిగింది. అందువలన అంగన్వాడీ స్కూల్ తరుపున అభినందనలు తెలియజేస్తునాముఅన్నారు.గతంలోకూడాసంప్రదించగా స్పందించడం సంతోషం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ స్కూల్ కార్యకర్తలు, ఆయాలు పిల్లలు పాల్గొన్నారు.

# రాజధాని సభకు భారీగా తరలిన బిజెపి నాయకులు

## జెండా ఊపి ప్రారంభించిన బిజెపి నాయకుడు పివి కృష్ణారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఈరోజు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేయుచున్న మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారి బహిరంగ సభకు మార్కాపురం అసెంబ్లీ నుండి బయలుదేరి వెళుతున్నకార్యకర్తలకు వాహనాలకు మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పీవీ కృష్ణారావు జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ దేశ అభివృద్ధి అయినా రాష్ట్ర అభివృద్ధి అయినా ఎన్డీఏతోనే సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి ముస్లిం మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా గారు బిజెపిపట్టణ అధ్యక్షులు పి ఆంజనేయులు కేకే మెట్ల మండలం కే శ్రీనివాస్ చౌదరి కార్యదర్శి జి సతీష్ కుమార్ మండ్ల శివప్రసాద్ డిశీను కరీం భాష ఎం ప్రసాద్ నాగరాజు తదితరులు ఉన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన టూ టౌన్ ఎస్ఐ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని రాజ్యలక్ష్మి కాలనీ ప్రజలకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ క్రైమ్ మోసాలు, నూతన ట్రాఫిక్ రూల్స్, మత్తు పదార్థాల వాడకం, అక్రమంగా బెల్ట్ షాపుల నిర్వాహన, సామాజిక రుగ్మతలు, తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని నమ్మించి మోసం చేస్తున్న పరిస్థితులను వివరిస్తూ, అందరూ కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని ఎటువంటి వివాదాస్పద గొడవలలో పాల్గొనకుండా ఓర్పు సహనంతో ఉండాలని సూచిస్తూ,ఎండాకాలంలో రాత్రి సమయాల్లో ఆరుబయట నిద్రిస్తున్నప్పుడు మీ విలువైన వస్తువులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన టూ టౌన్ ఎస్ఐ రాజమోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# వడ్డేపల్లి గ్రామంలో పిడుగు పడి రైతు మృతి...!

ప్రజాభూమి, చంద్రగిరి:



నియోజకవర్గ పరిధిలోని, ఎర్ర వారి పాలెం మండలం, బోడేవాండ్ల పల్లి పంచాయతీ పరిధిలోని,వడ్డేపల్లి గ్రామానికి చెందిన రైతు రమణ(55)శుక్రవారం మధ్యాహ్నం వ్యవసాయ పనులు చేస్తుండగా. ఆకస్మికంగా ఉరుములతో కూడిన వర్షం ప్రారంభమైంది. రైతుపై పిడుగు పడటంతో రైతు రమణ అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన రమణకు ప్రభుత్వం సాయం అందించాలని, గ్రామస్తులు అధికారులను కోరారు.

# గంగమ్మ జాతర ఘనంగా నిర్వహిద్దాం. - మేయర్ డాక్టర్ శిరీష

## - భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం - కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజా భూమి, చంద్రగిరి:(తిరుపతి)





ఎంతో ప్రాశస్త్యం కలిగిన తిరుపతి తాతయ్యగుంట గంగ జాతరను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ఈ నెల ఆరు నుండి జరగనున్న గంగమ్మ జాతర నేపథ్యంలో గురువారం ఆలయంలో చేయాల్సిన ఏర్పాట్లను మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ, తుడా, ఆలయ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరకు ఎంతో ప్రాశస్త్యం ఉందని అన్నారు. అటువంటి జాతరను వైభవంగా నిర్వహిం చేందుకు అధికారులు అందరూ తమవంతు కృషి చేయాలని అన్నారు. గంగమ్మ ను ముఖ్యమంత్రులు, పెద్ద పెద్ద అధికారులు దర్శించుకుని సారే సమర్పించి మొక్కులు తీర్చుకున్నారని అన్నారు. ఈ యేడు కూడా అందరూ కలసి కట్టుగా జాతరను ఘనంగా నిర్వహిద్దామని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ జాతర వైశిష్ట్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి అధికారి, సిబ్బంది అన్ని ఏర్పాట్లు పక్కగా చేసేందుకు సహకరించాలని అన్నారు. ముఖ్యంగా భక్తులకు అవసరమైన త్రాగునీరు, పారిశుద్ధ్యం పై అధికారులు ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. నగరపాలక సంస్థ, తుడా, టిటిడి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించి పక్కగా చేయాలని అన్నారు. భక్తులకు మరుగుదొడ్లు, క్యూ లైన్లు ఉండేలా చూడాలని అన్నారు. ఏర్పాట్లలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆలయ ఈ.వో.జయ కుమార్, నగరపాలక సంస్థ, తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృష్ణారెడ్డి, మునిసిపల్ ఇంజినీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, టిటిడి, తుడా, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నారావారిపల్లిలోఐసిడిఎస్: ప్రాజెక్ట్ వారిచే కిషోరి బాలికలతోసమావేశం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలంలోని నారావారిపల్లిగ్రామపంచాయతీలో కిషోరిబాలికలతో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారిచే సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ఉమెన్ %డ% చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పిడి ఎస్.వసంత భాయ్, ఐ సి డి ఎస్ చంద్రగిరి సిడిపిఓ పిఆర్ ప్రదీప, నారావారిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో నారావారి గ్రామంలో కిషోరీ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. వసంత బాయ్ మాట్లాడుతూ కిషోరి బాలికలు అనగా 11నుండి 18 సంవత్సరాల ఆడ పిల్లల అభివృద్ధి కోసం ప్రభుత్వం కిషోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం అనే ప్రోగ్రాం ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా కిషోరి బాలికలకు శారీరకంగా మానసికంగా, సామాజికంగా, అన్ని విషయాలపై లైన్ డిపార్ట్మెంట్స్ ద్వారా వారికి శిక్షణ అందించడం ద్వారా వారి అభివృద్ధి కి దోహదపడుతుందని తెలియజేశారు .దీని ద్వారా బాల్య వివాహాలు మరియు బాలికలపై జరిగే అన్ని విధాల హింసలను అరికట్టవచ్చు అని,అలాగే బాలికల ఉన్నతికి తొడ్పాటునందిచడం జరుగుతుంది అని తెలియజేశారు. సిడిపిఓ ప్రదీప మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకూడదు. అలాగే పిల్లలందరూ డిగ్రీ వరకు చదువుకోవాలి. మంచి పోషకాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడిపేలా, ఈ కార్యక్రమం మీకు మరియు గ్రామ ప్రజలందరికీ కూడా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి ,ఐసిడిఎస్ సూపర్వైజర్ టి. నాగమణి.ఎం ఎస్ కె శ్రీలక్ష్మి, ప్రతిమ యామిని, ఏ ఎన్ ఎం హేమలత, ఆశా,అంగన్వాడీ కార్యకర్తలు హాజరు కావడం జరిగినది.

# బత్యాలకే రాజంపేట టీడీపీ ఇంచార్జి ఇవ్వాలి.

## మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ షేక్ జిలాని భాష

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్దవటం, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంటిమిట్టలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ షేక్ జిలాని బాషా స్వగృహంలో శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు టిడిపి నాయకులకు అండగా ఉండి టిడిపి పార్టీ కోసం పనిచేసిన బత్యాల చంగల్ రాయుడుకు రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గా నియమించాలని ముక్తకంఠంతో కోరారు ప్రస్తుతం రాజంపేటలో గందరగోళ పరిస్థితి ఉందని, అధికారం వచ్చి పది నెలలైనా కార్యకర్తలకు ఎటువంటి ఉపయోగం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేసారు.ఐదు సంవత్సరాలు కష్టపడిన చంగల్రాయుడుకు కాకుండా జిల్లా కేంద్రం పెట్టిన రాయచోటి వ్యక్తి సుగవాసి సుబ్రమణ్యంకు టికెట్ ఇవ్వడం వలన రాజంపేట ఓడిపోయిందని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. అప్పటి నుండి రాజంపేటకు దరిద్రం పట్టిందని అన్నారు. బత్యాలకు టికెట్ యిచ్చింటే భారీ మెజారిటీతో గెలిచేవారని, ఇప్పుడు రాజంపేటకు టీడీపీ ఎమ్మెల్యే లేకపోవడం వల్ల అధికారులు పలకడం లేదని ఐదు సంవత్సరాలు కష్టపడిన కార్యకర్తలు నరకం చూస్తున్నారని అన్నారు. త్వరలో పార్టీ కమిటీలు వేస్తోందని ఆరు మండలాల్లో కష్టపడింది ఎవరో ఒక్క బీసీఆర్ కు తప్ప ఎవరికీ అవగాహన లేదని అన్నారు. ఒంటిమిట్ట కళ్యాణం సమయంలో చంద్రబాబును ఆహ్వానిస్తూ వైసీపీ నాయకుడు మేడా మల్లికార్జున రెడ్డి ఫ్లెక్సీలు పెట్టడం దారుణం అని టీడీపీకి, మేడాకు ఎటువంటి సంబంధం లేదని పలువురు నాయకులు వ్యాఖ్యానించారు. ఐదు సంవత్సరాలు కష్టపడిన బత్యాల చెంగలరాయుడుకు రాజంపేట టీడీపీ ఇంచార్జి ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివైడర్ ని ఢీకొని కారు బోల్తా :ఇద్దరు మృతి, ముగ్గురుకి గాయాలు..!

ప్రజాభూమి,చంద్రగిరి



చంద్రగిరి మండల పరిధిలోని కాశిపెంట్ల హెరిటేజ్ సమీపంలోపూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిలో కారు డివైడర్ ని ఢీకొనడంతో బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. బెంగళూరుకు చెందిన ఓ కుటుంబం తిరుమల శ్రీవారి దర్శనానికి తిరుపతికి వస్తూ ఉండగా, చంద్రగిరి మండలం, కాశి పెంట్ల సమీపంలోని హెరిటేజ్ వద్ద కారు బోల్తా పడింది. వేగంగా వస్తున్న కారును నియంత్రించలేక అదుపుతప్పి డివైడర్ ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. మృతులు బెంగళూరుకు చెందిన కర్రె గౌడ మారియప్ప (62) నూతన (6) గా గుర్తించారు. శాంతమ్మ,సౌమ్య, మంజునాథ్ లకు గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న చంద్ర గిరి పోలీసులు మృతదేహాలకు శవ పంచానామా నిర్వహించి, పోస్టుమార్ట్ నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రగిరిలో శ్రీ కావమ్మ-మారయ్య ఉత్సవాలు..!

ప్రజాభూమి, చంద్రగిరి:






చంద్రగిరి గ్రామపంచాయతీ పరిధిలోని,పాతపేట కావమ్మ గుడివీధి యందు వెలిసి ఉన్న శ్రీ కావమ్మ-మారయ్య ఉత్సవాలు శుక్రవారం నుండి ఆదివారము వరకు మూడు రోజులు పాటునిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త గుడి బోయిన లక్ష్మీ తులసితెలిపారు.ఈ సందర్భంగాశుక్రవారం ఉదయం 10 గం" లకుఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకం గావించి, పట్టు వస్త్రములు కట్టి,సువాసనను గొలిపేపుష్పాలతో అలంకరించి, ధూప, దీప, నైవేద్య ,కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు గావించిరి.ఈ కార్యక్రమంలోఆలయ ఉపాధ్యక్షురాలు పసుపులేటి సరస్వతిరమణ, కోశాధికారి రంగు ధనలక్ష్మిరాజేంద్ర,కార్యనిర్వాహకులు రంగు కీర్తి,తులసిపద్మశ్రీ రఘురామన్,ఉదయశ్రీ హేమంత్,నాగమ్మ పుల్లయ్య,రంగు మహేష్,జి .వసంతకుమారి పాల్గొన్నారు.ఈ క్రమంలో రాత్రి 10 గంటలకురఘురామ్ బృందంచే బుర్రకథ, వేష ధారణనిర్వహిస్తారని,రాత్రి 2 గంటలకు శ్రీకావమ్మ- మారయ్య ల వివాహము నిర్వహిస్తారని తెలిపారు.

# ఎవడ్రా ఫ్లెక్సీలు వెయ్యొద్దని మమ్మల్ని ఆపేది

## మేము ఎమ్మెల్యే తాలూకా- ఇది పవన్ కళ్యాణ్ అడ్డ



ప్రజాభూమి, ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ పేరు తోపట్టణంలో విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ భారీ ఫ్లెక్సీలు. మే నెలలో విపరీతమైన గాలులు వేస్తుంటాయి గాలులకి ఎక్కడ ఫ్లెక్సీలు ఎగిరి ప్రజలపై పడి ప్రాణాలు పోతాయేమో అని భయాందోళనకు గురవుతున్న నగర ప్రజలుపిఠాపురం పట్టణం మెయిన్ రోడ్డులో ఉన్న బస్సు స్టేషన్ పైన గత నెల రోజుల క్రితం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు వాటికి పర్మిషన్ ఎవరు ఇచ్చారు అని పీజీ ఆర్ఎస్ లో పాడ పాజిటివ్ డైరెక్టర్ పీడీ చైత్ర వర్షిణి కి పిర్యాదు చేయటం జరిగింది.నెల రోజులు అయినా ఇంకా నాకు ఎటువంటి సమాధానం చెప్పలేదు.

ఈ మధ్య కాలంలో సాయంత్రం అయ్యేసరికి విపరీతమైన గాలి అకాల వర్షాలు వస్తున్నాయి వాటి ప్రభావంతో ఫ్లెక్సీలు చిరిగి ఫ్రేమ్స్ విరిగి వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఒకొక్కసారి యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా వుంది. ఎన్ని సార్లు చెప్పినా పిఠాపురం పురపాలక సంఘం అధికారులు తీరు మాత్రం మారటం లేదు.మాకు కనిపించటం లేదు అని మాట్లాడుతున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా బేఖాతర్ చేస్తున్న పురపాలక సంఘం అధికారుల పైన కూడా చర్యలు తీసుకోవాలి.నిన్న గాలి వాసనకు ఫ్లెక్సీలు ఏవిధంగా వ్రేలాడుతున్నాయో ఈ చిత్రంలో చూడొచ్చు ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఫ్లెక్సీలు క్రమబద్ధీకరిస్తాని ఆశిస్తున్నాను.చర్యలు తీసుకొని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాము



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677